తిరుపతి - చిత్తూరు
30 ఏళ్ళ ప్రస్థానం వార్త వార్షికోత్సవం 1996 - 2026
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# ఇక చీమ చిటుక్కుమన్నా పట్టేస్తారు!

**-నగర భద్రతలో రాజీధోరణి లేదు**

**-ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అత్యంత భద్రతకు సులభం**

తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్త: స్మార్ట్ సిటీ తిరుపతిలో ఇకనుండి ఏ మారుమూల చీమచిటుక్కుమన్నా...చిన్నపాటి అవాంఛనీయసంఘటన జరిగినా క్షణాల్లో కనిపెట్టి,నేరాలు పూర్తిగా నియంత్రించడానికి ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటైంది. నగరంలోని ఏ మూల ఏం జరిగినా క్షణాల్లో తెలిసిపోయేలా ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు ఉంటుంది. ముఖ్యంగా ట్రాఫిక్ ఉల్లంఘన,వాహనాల దొంగతనాలు, నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలు గుర్తించడం వంటి వాటికోసం ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కచ్చపి ఆడిటోరియంలో తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నిధులతో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు, కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, కమిషనర్ ఎన్.మోర్య ప్రారంభించారు. అనంతరం ఈ సెంటర్ పనితీరును పరిశీలించారు. తిరుపతి నగరంలో సిసి కెమెరా ఏర్పాటు చేసి ట్రాఫిక్, శానిటేషన్, ఎమర్జెన్సీ వంటి సేవలకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఒక చోట నుండే నగరంలోని అన్ని ప్రాంతాల్లో జరిగేటువంటి వాటిని ఆపరేట్ చేయడానికి వీలుంటుందని తెలిపారు. నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో 360 డిగ్రీల సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తిరుపతి నగర ప్రజలకే కాకుండా తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు భద్రత కల్పించడానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల నుండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవచ్చునని తెలిపారు. ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏర్పాటు చేసిన కెమెరాల వలన ట్రాఫిక్ మేనేజ్మెంట్, క్రైమ్ మేనేజ్మెంట్ చేయడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. తిరుపతి కి వచ్చినప్పటి నుండి వెళ్లేవరకూ ప్రతి వ్యక్తి కదలికలు గుర్తించేందుకు, ప్రకృతి వైపరీత్యాల వలన వచ్చే ఇబ్బందులు ఎదుర్కొనేందుకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. కమిషనర్, స్మార్ట్ సిటీ ఎండి ఎన్.మౌర్య మాట్లాడుతూ 120 కోట్లతో నగరంలోని 135 ప్రదేశాల్లో 400 సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సెంటర్ ద్వారా ట్రాఫిక్ నియంత్రణ తో పాటు నగరంలో పారిశుద్ధం మెరుగ్గా చేపట్టడం, బ్లాక్ స్పాట్స్ గుర్తించడం, కాలువల్లో, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసే వాళ్ళని, భవన నిర్మాణ వ్యర్థాలను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. జూ పార్క్ నుండి చెర్లోపల్లి వరకు ఎవరైనా చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించేందుకు 9 పి.టి.జడ్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# భారత ఆర్థిక వ్యవస్థను...
# జిఎస్టీ ఏకీకృతం చేసింది

**-ఆర్థిక నిపుణుడు ఆచార్య సవరయ్య**



సంచికను ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

పుత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : జిఎస్టీ పన్ను విధానం భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఏకీకృతం చేసిందని ప్రముఖ ఆర్థిక నిపుణుడు డాక్టర్ జి.సవరయ్య అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో భారతీయ సామాజిక శాస్త్రాల పరిశోధన సంస్థ (ఐసిఎస్ఎస్ఆర్) విభాగం ఆర్థిక సహకారంతో కాలేజీ అర్థ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గ్రామీణ పట్టణ జీవన విధానం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై జిఎస్టీ సంస్కరణ ప్రభావం అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. సదస్సుకు పలమనేరు ఎస్విసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆర్థ శాస్త్ర విభాగం సహ నిర్వాహకులుగా వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య సవరయ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఒకే పన్ను విభాగాన్ని అమలు చేయడానికి తీసుకువచ్చిన ముఖ్యమైన సంస్కరణే జిఎస్టీ అని తెలిపారు. గ్రామీణ పట్టణ జీవన విధానం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై జిఎస్టీ పన్ను విధానం గణనీయమైన ప్రభావం చూపించిందన్నారు. జిఎస్టీ 2.0లో చాలా వస్తువుల ధరలు తగ్గడం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని తద్వారా డిమాండ్ ఎక్కువై వస్తు ఉత్పత్తి పెరిగిందని తెలిపారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ జి.వి.ఎం.శర్మ మాట్లాడుతూ జిఎస్టీ విధానం వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పన్ను చెల్లింపు సులభమైందన్నారు. బిల్లుల చెల్లింపుల్లో కూడా పారదర్శకత పెరగడం వల్ల నల్లధన ప్రవాహం తగ్గిందని తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న అనంతపురం సెంట్రల్ యూనివర్శిటీ అర్థ శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.వి.బావయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ జిఎస్టీ 2.0లో వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం పన్ను తగ్గించడం వల్ల వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఎరువుల ధరలు తగ్గాయన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ ఒకే దేశం ఒకే పన్ను సిద్ధాంతంపై ఆధారపడి జిఎస్టీ పన్ను విధానాన్ని రూపొందించారని తెలిపారు. సదస్సుల్లో వివిధ ప్రాంతాల నుంచి సమర్పించిన 110 పరిశోధనా పత్రాలతో కూడిన సదస్సు సంచికను అతిథులు ఆవిష్కరించారు. సదస్సుకు కన్వీనర్‌గా డాక్టర్ పి.వరలక్ష్మి వ్యవహరించగా వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి,కోటేశ్వరయ్య, కన్వీనర్ టి.నరసింహులు, కార్యనిర్వాహక కార్యదర్శి వి.బాబూరావు, పలమనేరు కాలేజీ అర్థ శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ రుక్మిణి, వివిధ కాలేజీల నుంచి వచ్చిన ప్రిన్సిపాళ్లు డాక్టర్ తమటం రామచంద్రారెడ్డి, డాక్టర్ మురళి, డాక్టర్ సి.సుకుమార్‌రెడ్డి, డాక్టర్ ఆర్.రాజేంద్రనాయుడు, డాక్టర్ సుధాకర్, డాక్టర్ వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు టన్నుల...గంజాయి దహనం

**జిల్లాలో గంజాయిని నిర్మూలిస్తాం : జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**



రేణిగుంట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి, అలాగే తిరుపతి జిల్లాను గంజాయి తదితర మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయడమే లక్ష్యమని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సంయుక్తంగా ఉద్ఘాటించారు. తిరుపతి జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ ప్రాంతాల నందు పట్టుకున్న సుమారు 4 టన్నుల 100 కేజీల దాదాపు 20 కోట్ల రూపాయల విలువైన గంజాయిని కోర్టు అనుమతితో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బ రాయుడు సమక్షంలో శుక్రవారం రేణిగుంట మండలం తూకివాకం పంచాయితీ ఎర్రమరెడ్డి పాలెం(డంప్ యార్డ్) వర్మి కంపోస్ట్ ప్లాంట్ వద్ద ధ్వంసం చేసి ఆ తరువాత విద్యుత్ యంత్ర పరికరంతో పూర్తిగా దగ్ధం చేశారు. సుమారు 208 కేసుల్లో పట్టుబడిన 20 కోట్ల రూపాయల విలువైన 4,100 కేజీల గంజాయిని ధ్వంసం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గంజాయి కి సంబంధించి పలువురు నిందితులపై కేసులు నమోదు చేశామని మరి 15 మందిపై పీడీ యాక్టు నమోదయాయని అన్నారు. విద్యార్థులను ఒక వేదికపై తెచ్చి ఆన్లైన్ ద్వారా గంజాయి వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించామని అన్నారు. పలు పాఠశాలలు, కళాశాలలు విద్యాసంస్థల్లో తరచూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా మని తెలిపారు. గంజాయి లాంటి మాదకద్రవ్యాలు అమ్మినా, రవాణా చేసిన, సేవించినా, పండించినా చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహరా చారి, వివిధ సబ్ డివిజన్లకు చెందిన డిఎస్పీలు, రేణిగుంట తహసిల్దార్ శ్యాంప్రసాద్, రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి, గాజులమండ్యం ఎస్సై హరీష, పోలీసులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లు తగిలి...
# యువకుడు మృతి!



ఆలం శ్రావణ్ కుమార్

పాకాల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: అడవి పందుల వేట కోసం దుండగులు అమర్చిన విద్యుత్ వైర్లు ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. ఈ విషాదకర సంఘటన తిరుపతి జిల్లా పాకాల మండలం శంఖంపల్లి గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. శంఖంపల్లి గ్రామానికి చెందిన ఆలం శ్రావణ్ కుమార్ (24), అమరా రాజా బ్యాటరీస్ ఫ్యాక్టరీలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. గురువారం (16.04.2026) రాత్రి సుమారు 9 గంటల సమయంలో, తమ మామిడి తోట వద్ద మంటలు వస్తున్నాయని బంధువు బోల్లినేని కాశీనంద చౌదరి సమాచారం ఇవ్వడంతో శ్రావణ్ కుమార్ అక్కడికి వెళ్లాడు. అయితే, గుర్తుతెలియని వ్యక్తులు అడవి పందుల వేట కోసం మామిడి తోటలు మరియు పక్కనే ఉన్న బీడు భూముల్లో సుమారు 500 మీటర్ల పొడవునా అక్రమంగా జి.ఐ వైర్లను అమర్చారు. ఈ వైర్లకు సమీపంలోని 11 కెవి విద్యుత్ లైన్ నుండి హుక్ వేసి కనెక్షన్ ఇచ్చారు. చీకట్లో ఆ ప్రమాదకరమైన వైర్లను గమనించని శ్రావణ్ కుమార్, వాటికి తగలడంతో తీవ్రమైన విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆయన్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే శ్రావణ్ కుమార్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని ఆదుకుంటున్న యువకుడు ఇలా అకాల మరణం చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలము కున్నాయి. మృతుడి తమ్ముడు తరుణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాకాల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి. చిన్న గోవిందు కేసు నమోదు చేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, అడవి పందుల వేట కోసం ఏర్పాటు చేసిన వైర్ల వల్లే ఈ ప్రమాదం జరిగిందని నిర్ధారించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రజలు ఇలాంటి అక్రమ విద్యుత్ కనెక్షన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని పోలీసులు హెచ్చరించారు.




# మంగంపేట గ్రామపంచాయతీ రికార్డులు సీజ్!

**-పనులు రికార్డులను తనిఖీ చేస్తున్న డిఎల్పిఓ సురేష్**



ఒబులవారిపల్లి, ప్రభాతవార్త ఏప్రిల్ 17:ఇటీవల పనులకు బిల్లులు అధికంగా మంజూరు చేయించారని ఆరోపణలతో సోమవారం మంగంపేట గ్రామ పంచాయతీ రికార్డులను తిరుపతి జిల్లాకు సంబంధించిన డీఎల్పిఒ సురేష్ నాయుడు మరియు డి.ఈ బాల నరసింహులు సీజ్ చేశారు. అక్రమంగా బిల్లులు మింగేసారని ఆరోపణలపై డిఎల్పిఒ తనిఖీలు చేపట్టారు. 2025 మరియు 26 సంవత్సరానికి సంబంధించిన రికార్డులు తిరుపతి డిఎల్పిఒ కార్యాలయానికి తరలించారు పూర్తిగా పరిశీలించి, నివేదిక తయారు చేస్తామన్నారు. ఈ తనిఖీలతో అక్రమార్కుల గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయని తెలుస్తోంది. రాజకీయ పైరవీలు సాగిస్తున్నట్లు సమాచారం ఏది ఏమైనా 2026 సంవత్సరం జనవరి ఫిబ్రవరి లోని దాదాపు రెండు కోట్ల పైగా బిల్లులు పనులకు సంబంధించి మంజూరు చేసినట్లు సమాచారం దాదాపు 5:30 కోటి రూపాయలు వరకు పనులు సాగించినట్లు రికార్డులు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఏది ఏమైనా మంగంపేట అక్రమ సంపాదనపై పంచాయతీ నాయకులు పునర్ ఆలోచించి అటు అధికారుల, ఒప్పందాల గురించి కొన్ని పనులు చేసి అక్రమ సంపాదనకు తెర లేపినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా అధికారులు తనిఖీలతో అక్రమార్కుల ప్రాణాల చేతులు పెట్టుకుని గడుపుతున్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తనిఖీలు చేపట్టిన తర్వాత అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## గృహగణన, జనగణనకు మొరాయిస్తున్న సర్వర్

**-ప్రయోగాత్మక నమోదులో రెవెన్యూ యంత్రాంగం -ఇలాగైతే 2027 జనగణన లక్ష్యసాధన కష్టం**

చంద్రగిరి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:2027 గృహగణన, జనగణనకు సహకరించాలని భావించిన సాధారణ పౌరులకు ఎస్ఈ.సెన్సెస్.జిఒవి.ఇన్ లింక్ సర వ్వర్ మొరాయించడంతో తీవ్ర అసహనానికి గురవుతున్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ దుద్దెల అమరేశ్వరి, డిప్యూటీ తహశీల్దార్ దివాకర్, ఏఎస్ఓ స్వర్ణలత, మండల సర్వేయర్ సురేష్‌బాబు, విఆర్ఓలు స్వియ గణన నమోదు ప్రయోగాత్మకంగా చేపట్టారు. అదేవిధంగా స్వియ గణన నమోదుకు సంబంధించి పత్రికల్లో వార్తలు రావడంతో ఆ మేరకు ఎస్ఈ.సెన్సెస్.జిఒవి.ఇన్ లింక్ ద్వారా ప్రజలు ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడం పట్ల "సర్వర్ డెడ్ స్లో" అంటూ పలువురు మాట్లాడుకోవడం కనిపించిది. స్వియగణన పట్ల ఏ మాత్రం ప్రచారం లేనప్పటికీ సర్వర్ మొరాయించడం భవిష్యత్తు పట్ల పలు ప్రశ్నలు రేకెత్తిస్తున్నది. యావత్ భారతదేశంలో కోట్లాది మంది తమ స్వియగణన నమోదుకు యత్నించే అవకాశం వున్నందున ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం ఎస్ఈ.సెన్సెస్.జిఒవి.ఇన్ లింక్ సర్వర్ సామర్థ్యాన్ని విశేష రీతిలో పెంచుకోవాల్సివున్నదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. ఆ మేరకు అధికారుల ద్వారా కేంద్రానికి సిఫార్స్ వెళ్ళగలిగి కేంద్రం స్పందిస్తే ఆశించిన ఫలితాలు సాధ్యమని భావిస్తున్నారు. కాదని పరిస్థితి ఇలాగే కొనసాగిన పక్షంలో 2027 గృహగణన, జనగణన లక్ష్యసాధన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా మారుతుందనే ఆందోళన అధికారుల్లో వ్యక్తమవుతున్నది.












# కంట్రాక్టర్ల కోసం పనులు...శివయ్య నిధులకు రెక్కలు

*శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు ఇబ్బడిముబ్బడిగా నిధులు సమకూర్చుతున్నారు. గత కొంత కాలంగా ఆలయంలో చేపడుతున్న పనులపై భక్తులు పెదవి విరుస్తున్నారు. అభివృద్ధి కోసం పనులు చేపడితే హర్షిస్తారు.కానీ ప్రస్తుతం ప్రభుత్వ శాఖల పని తీరు కాంట్రాక్టర్ల కోసం పనులు అన్నట్లు మారుతుంది. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిలో పలు తీర్మానాలపై ప్రజల్లో తీవ్ర విమర్శలు చోటు చేసుకున్నాయి.ప్రభుత్వ నిబంధనల మేరకు సిమెంటురోడ్లు కాలపరిమితి కనీసం25 సంవత్సరాలు. అయితే గురువారం పాలకమండలిలో పలు తీర్మానాలు విమర్శలకు అవకాశం కల్గించింది.*



నాలుగువ గోపురం వద్ద ప్రస్తుత ఫ్లోరింగ్ దృశ్యం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయాభివృద్ధికి భక్తుల విరివిగా విరాళాలు అందిస్తున్నారు. వాటిని సద్వినియోగం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాదికారులు,పాలకులపై ఉంది. అయితే గురువారం జరిగిన పాలకమండలి సమావేశానికి సంబంధించి స్థానిక శాసనసభ్యుడు పలు అంశాలను మీడియాకు తెలిపారు. ధర్మకర్తల మండలిలో 22 అంశాలను పొందుపరచి ఆమోదించారు. ఇందులో ముఖ్యంగా 1,2,15, 16తీర్మానాలపై భక్తులు భగ్గుమంటున్నారు.మరి ఈ తీర్మానాలను ఎవరు ప్రవేశపెట్టారన్నది పక్కన పెడితే ఈ తీర్మానాలు పనులు ఎవరి కోసం అనేది చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా శ్రీకాళహస్తిలో ఆర్అండ్‌బి శాఖ సుమారు 30 సంవత్సరాల క్రితం అగ్నిమాపక కేంద్రం నుంచి పాతవరదయ్యపాళెం రోడ్డు,ఆర్‌టిసి బస్టాండు, జయరామారావు వీధి, బజారువీధి, తేరువీదుల్లో సిమెంటురోడ్లు నిర్మించారు.కానీ ఇప్పటి వరకు చెక్కు చెదరలేదు. అయితే పాలకమండలి సమావేశంలో 15వ తీర్మానం ఇలా ప్రవేశ పెట్టారు. స్థపద మండపం నుంచి ఓం కారం మఠం వరకు ఉన్న కాంక్రీట్ ఫ్లోరింగ్ సుమారు 10 సంవత్సరాల క్రితం చేయబడినదని అది దెబ్బతిన్న కారణంగా భక్తుల రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకొనుటకు ఇబ్బందిగా ఉంది కాబట్టి గ్రానైట్‌కట్ స్టోన్ ఫోరింగ్ మరియు స్టేప్స్ పనులు చేయాలని,అలాగే 16వ తీర్మానంలో బిక్షాల గాలిగోపురం నుంచి రంగుల గోపురం వరకు ఉన్న కాంక్రీట్‌ఫ్లోరింగ్ సుమారు పది సంవత్సరాల క్రితం చేయబడినదని ఇది దెబ్బతిని భక్తుల నడకమార్గానికి అలాగే దేవుని వాహనాలు వెళ్ళుటకు ఇబ్బంది కాబట్టి ఇక్కడకూడా గ్రానైట్‌కట్ స్టోన్స్,ఫ్లోరింగ్ పనులు చేయుటకు ప్రతిపాదించారు.పదేళ్ళకే కాంక్రీట్ ఫ్లోరింగ్ దెబ్బతింటుందా? అంటే ఎంత నాణ్యతతో పని చేసారు? మరి ఈ పనులు చేసిన వారిపై చర్యలేమిటి? గ్రానైట్ ఫ్లోరింగ్ శ్రేయస్కరమా? అనేది మరో ప్రశ్న.

**గోపురాలు కనబడవట...అందుకు ఇటీవల వేసిన షెడ్ తొలగించాలట!**

ఆలయ విస్తీర్ణం నాలుగుగోపురాల మధ్య 4.5 విస్తీర్ణంలో ఉందని మొత్తం క్యూలైన్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఆలయంలోపల టిక్కెట్లు జారికి స్వస్తి చెప్పి సెంట్రలైజ్డ్ టిక్కెట్ కౌంటర్ ఒరెండవ గోపురం వద్ద ఏర్పాటు చేసారని ఈ ఏర్పాటు వల్ల షెడ్లు తక్కువ ఎత్తులో ఉండటం వల్ల గాలి వెలుతురు లేదని అందువల్ల గాలి వెలుతురు అందించి శిల్పకళా సంపదను తిలకించే రీతిలో ఆలయం పరిధిలో ఉన్న ఉన్న అన్నిషెడ్డులను తొలగించి టెన్సిల్ ప్యాబ్రిక్‌షీట్స్ లను ఏర్పాటుకు రెండు తీర్మానాలు ప్రతిపాదించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే సెంట్రలైజ్డ్ టిక్కెట్ కౌంటర్ల వద్ద ఏర్పాట్లు చేసి మూడు నెలలు కూడా కాలేదు. ప్రారంభానికి ముందే రెండవ సారి ఫ్లోరింగ్ తీసి వేసారు. అప్పుడు కూడా ధర్మకర్తల మండలి ఉంది. మరి అప్పుడే ఎందుకు వీటిని పరిశీలించలేదు? ఒక సారి రూ.కోట్లు వెచ్చించి నెలలు ఒకూడా కాకముందే మళ్ళీ కొత్త షెడ్డుల నిర్మాణంలో అం తర్యమేమిటి?ఓ వైపు మాస్టర్ ప్లాన్‌కు రూ.120కోట్లు వెచ్చించి ఏళ్ళు గడుస్తున్నా ఆ పథకం అతీగతి లేదు. చేసిన పనులనే మళ్ళీ చేయాలనే నిర్ణయం ఎంత వరకు సమంజసం? గ్రానైట్ పరచటం సమంజసమా? ఇది సేఫా? అనేది చర్చనీయాంశంగా మారింది. మరి పాలకుల లక్ష్యాలేమిటి? ముక్కంటీశునికే ఎరుక.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కుప్పం, ఏప్రిల్ 17ప్రభాతవార్త :** కుప్పం రెస్కో పరిధిలోని 132/33 సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 32,11కెవి విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రెస్కోఛైర్మన్ ప్రతాప్‌కుమార్, ఎండి సోమశేఖర్ తెలిపారు. కుప్పం, గుడుపల్లె పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 1గంట దాకా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## గ్రానైట్ తరలిస్తున్న లారీ..ఇసుక ట్రాక్టర్లు సీజ్




**కుప్పం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రానైట్ బ్లాక్‌లను తరలిస్తున్న ఓ లారీ, రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు డిఎస్పీ పార్థసారథి తెలిపారు. అనంతరం డిఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇదివరకే గ్రానైట్, ఇసుక రవాణాలపై పలుమార్లు హెచ్చరించడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కుప్పం ప్రాంతంలో ఎవరైనా కృత్రిమ ఇసుకను తయారు చేసి విక్రయాలు చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కుప్పం ప్రా ంతంలో అనుమతులు పొందిన వారే గ్రానైట్‌ను తరలించాలన్నారు. అక్రమంగా తరలిస్తే వాహనాలతో సహా సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంగా రెవెన్యూ, మైనింగ్ అధికారులకు సైతం సమాచారం అందించామన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్సై బాబు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణపై వ్యాసరచన పోటీలు



**కుప్పం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కుప్పం ఫైర్ అధికారి నేతాజీ అధ్వర్యంలో తంబిగానిపల్లి వినాయక స్కూల్‌లో విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థుల జవాబు పత్రాలు జిల్లా ఫైర్ అధికారికి పంపుతామన్నారు. అనంతరం విద్యార్థులచే మాక్ డ్రిల్ చేయించారు. విద్యార్థులకు అగ్నిప్రమాదాలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది పురుషోత్తం, రామూర్తి, వెంకటేష్, రఘుపతి, రాజేష్, బాలకృష్ణ, సుబ్రమణ్యం, విజయ్ పాల్గొన్నారు.

## సంజీవని ప్రాజెక్టు సద్వినియోగం చేసుకోవాలి



**గుడుపల్లె, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబునాయుడు కుప్పం ప్రజల ఆరోగ్యం కోసం అమలు చేస్తున్న సంజీవని ప్రాజెక్టును సద్వినియోగం చేసుకోవాలని కడ పి.డి. వికాస్ మర్మత్ కోరారు. శుక్రవారం గుడుపల్లెలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య రికార్డులు డిజిటలైజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎవరికైనా అత్యవసర వైద్యం అవసరం అయితే వారికి నిష్ణాతులైన వైద్య నిపుణులచే ఆరోగ్య చికిత్సలు అ ందించడం జరుగుతుందన్నారు. వీటితో పాటు 47 రకాల రక్త పరీక్షలు సైతం ప్రజలకు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టును త్వరలోనే సిఎం చంద్రబాబు చిత్తూరు జిల్లాలో ఆపై రాష్ట్రమంతా అమలు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, కార్పోరేషన్ డైరెక్టర్ బాబు, సిల్క్‌బోర్డు సభ్యుడు హేమాంబరగౌడు, టిడిపి మండల అధ్యక్షుడు సుబ్బు,క్లస్టర్ ఇన్‌చార్జ్ బేటప్పనాయుడు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయకక్షతో వేధిస్తున్నారని తహశీల్దార్‌కు ఫిర్యాదు



**వి.కోట, ఏప్రిల్ 17ప్రభాతవార్త:** మండలంలోని బంగ్లాఊరు గ్రామంకు చెందిన వైకాపా నేత మున్నాను స్థానిక కూటమి నేతలు రాజకీయ కక్షతో వేధిస్తున్నారని ఎంపిపి యువరాజ్ శుక్రవారం తహశీల్దార్ ఉదయ్ సంతోష్‌కు ఫిర్యాదు చేశారు. మున్నా గత ముప్పై ఏళ్లుగా రెండెకరాల మామిడి తోట సాగు చేస్తు ండ గా కూటమి నేతలు ఆ భూమిని చెరువు కుంట అని చెప్పి కక్షసాధింపులకు పాల ్పడుతున్నారన్నారు. ఈ భూమి విషయంగా హైకోర్టులో కేసు నడుస్తోందన్నారు. రెవెన్యూ అధికారులు పారదర్శకంగా వ్యవహరించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

## మూడు కోట్లతో కడపనత్తం రోడ్డుపనులు ప్రారంభం



**బైరెడ్డిపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ఏళ్ల తరబడి రోడ్డు కోసం ఎదురుచూసిన కడపనత్తం గ్రామస్తుల కోరిక నెరవేరుతోంది. ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి మూడు కోట్ల నిధులు రోడ్డుకు మంజూరు చేయించారు. దీంతో స్థానిక చెక్‌పోస్టు నుంచి కడపనత్తం వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులను టిడిపి మండల అధ్యక్షుడు కిషోర్‌గౌడ్, తహశీల్దార్ ప్రసన్నకుమార్, స్థానిక నేతలు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు సుబ్రమణ్యంశెట్టి, రఘుచంద్రగుప్త, భువనచంద్రగౌడు, సాయిప్రతాప్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, మంజునాథ్‌రెడ్డి, కృష్ణమూర్తి, రాజేష్, అమరేష్, అరుణ్, మంజునాథగౌడు, గౌరప్ప, రాజీవ్ పాల్గొన్నారు.

## డిపిఓచే ఆకస్మిక తనిఖీలు



**పెద్దపంజాణి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** పలమనేరు డివిజనల్ పంచాయతీ అధికారి రామచంద్రయ్య శుక్రవారం లింగాపురం,రాజుపల్లి పంచాయతీల్లో ఆకస్మిఖ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా చెత్తసేకరణ పారిశుధ్య విషయంగా గ్రామస్థులతో చర్చించారు.పారిశుధ్య సిబ్బంది ఇళ్ళవద్దకువచ్చి చెత్తనుసేకరిస్తున్నారా లేదా అని అడిగితెలుసుకున్నారు.ప్రభుత్వంనుంచి వచ్చే ఐవిఆర్ఎస్ కాల్స్‌గురించి వివరించారు.అలాగే గ్రామసచివాలయాల్లో చేపట్టే సర్వేలగురించి గ్రామస్థులకు వివరించారు.లింగాపురంలో సచివాలయ రికార్డులు పరిశీలించి ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు.కార్యక్రమంలో సంబందిత అధికాలు,ప్రజలు పాల్గొన్నారు.

## టమోట,నీలగిరి చెట్లకు వ్యాపించిన మంటలు.



**పెద్దపంజాణి ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మండలంలోని రాజుపల్లి సమీపంలో శుక్రవారం మంజునాథ్ రెడ్డి,రెడ్డెప్పరెడ్డి అనేరైతులకు చెందిన టమోట,నీలగిరి తోటలకు ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అనంతరం వారు పుంగనూరు ఫైర్‌అధికారులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న ఫైర్‌అధికారి సిబ్బందితోకలసి సంఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు.కాగా దాదాపు లక్ష రూపాయల దాకా నష్టంవాటాల్లినట్లు రైతులుపేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ ఎల్లమ్మదేవత విగ్రహప్రతిష్ట

**-హాజరైన ఎమ్మెల్యే సతీమణి రేణుకారెడ్డి**



**పెద్దపంజాణి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** మండలంలోని వీరప్పల్లి పంచాయతీ మారప్పల్లి గ్రామంలో శ్రీ ఎల్లమ్మదేవత విగ్రహప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక మండల అభిషేకపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి సతీమణి రేణుకారెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఎంపిటీసీ సుబ్రమణ్యం,మాజీ సర్పంచ్ వెంకటప్ప,ఆదినారాయణ,హరినాథ్,మనోహర,గంగిరెడ్డి,బాబు,తదితరులు పాల్గొన్నారు.

## పద్మ అవార్డుల కోసం...నామినేషన్లు స్వీకరణ

**చిత్తూరురూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

2027 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించబోయే పద్మ( పద్మవిభూషన్, పద్మభూషణ్, పద్మశ్రీ) అవార్డుల కోసం ఆన్‌లైన్ విధానంలో నామినేషన్లకు ఆహ్వానం పలుకుతున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కళ, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సాంఘీక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, ప్రజావ్యవహారాలు, సివిల్ సర్వీసెస్, వాణిజ్యం, పరిశ్రమలు వంటి వివిధ రంగాలలో విశిష్టమైన కృషిని గుర్తించడానికి ఇవి ఉద్దేశించబడ్డాయని, అర్హులైన క్రీడాకారులు తమ దరఖాస్తులను పంపుకోవచ్చునన్నారు. ఇతర వివరాలకు చిత్తూరు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ కార్యాలయం నందు పనివేళలలో సంప్రదించాలని సూచించారు.

## పేదల ఆకలి తీరుస్తున్న అక్షయపాత్ర 'అన్న క్యాంటీన్'




**చిత్తూరురూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ఆకలికి అర్థం తెలుసుకానీ అక్షరం తెలియని అభాగ్యులు ఎందరో రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు, పనుల కోసం పల్లెలు వదలి పట్నం వచ్చే సామాన్యుల కష్టాలు వర్ణనాతీతం. అటువంటి జిల్లా కేంద్రంలో వున్న కొంగారెడ్డిపల్లిలో వెలసిన అన్నా క్యాంటీన్ నేడు వేలాదిమంది పేదల పాలిట బంగారంలా మారింది, కేవలం రూ.5లకే కడుపునిండా భోజనం అందించడం అనేది ఇక్కడ ఒక సామాజిక విప్లవంగా సాగుతోంది.

**నిరుపేదల జీవితాల్లో ఆర్థిక వెలుగులు**

మురకంబట్టుకు చెందిన రాము మాట్లాడుతూ ఒక సామాన్యకూలీ తన రోజువారి సంపాదనంలలో సగం భోజనానికే ఖర్చు చేయాల్సివస్తే ఆకుటుంబం ఆర్థికంగా ఎదగడం అసాధ్యమని, గతంలో హోటళ్లలో రూ80 నుంచి 100వరకు వెచ్చించి అరకొరగా భోజనం చేసిన ఎందరో కార్మికులు నేడు అన్నా క్యాంటీన్ పుణ్యమా అని నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని తక్కువ ధరకే పొందుతున్నారన్నారు. ఇక్కడ ఆదా అవుతున్న ప్రతిపైసా వారి ఇంట్లో పిల్లడి చదువుకో, తల్లి మందులకో ఉపయోగపడుతోందని, ఇది కేవలం ఆకలి తీర్చడం మాత్రమే కాదు పేదవాడా సొంత ఇంటి కలను, ఆర్థిక భద్రతలను ప్రోత్సహించడం కూడా అని తెలిపారు. నాణ్యతకు మారుపేరు మానవత్వానికి చిరునామా నగరికి చెందిన సెల్వం మాట్లాడుతూ ప్రభుత్వ పర్యవేక్షణలో సాగుతున్న ఈ క్యాంటీన్‌లో శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పోషక విలువలతో కూడిన వేడివేడి భోజనాన్ని అందించడం విశేషమన్నారు. కలెక్టరేట్ వంటి కార్యాలయాలకు వచ్చే దూరప్రాంతాల ప్రజలకు ముఖ్యంగా వృద్దులకు, మహిళలకు ఈ క్యాంటీన్ ఒక ఆశ్రయంగా మారిందని, ఈ భోజనాన్ని దేవుడి ప్రసాదంతో పోలుస్తున్నారంటే ఆ భోజనంలో వున్న రుచి, ఆ పథకంలో వున్న తపన ఏపాటివవో అర్థం చేసుకోవచ్చునని తెలిపారు.

**నిజమైన ప్రజాసేవలకు సజీవ సాక్ష్యం:**

గంగాధరనెల్లూరుకు చెందిన ఆర్ముగం మాట్లాడుతూ ఆకలి లేని సమాజం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ మహత్తర యజ్ఞం చిత్తూరు జిల్లాలో సమయపాలన పాటిస్తూ ప్రతి ఒక్కరికీ ఆత్మీయంగా వడ్డిస్తున్న తీరు జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందన్నారు. ఆకలితో వచ్చే వ్యక్తి కడుపు నింపుకొని సంతృప్తిగా బయటకు వెళ్లేటప్పుడు వారి కళ్లలో కనిపించే ఆనందమే ఈ అన్నా క్యాంటీన్ సాధించిన అసలైన విజయమని, ఆకలి జయించినప్పుడే అభివృద్ధి సాధ్యమని నిరూపిస్తూ చిత్తూరు అన్నా క్యాంటీన్ నేడు ఒక విజయగాథగా, మరెన్నో పట్టణాలకు ఆదర్శంగా నిలుస్తోందని నిజమైన ప్రజాసేవ అంటే ప్రకటనలు కాదు, పేదవాడి ఆకలి తీర్చే ఆత్మీ భోజనమేనని చిత్తూరు అన్నాక్యాంటీనే అని చాటి చెబుతోందన్నారు.

## కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుతో విద్యాప్రమాణాలు మెరుగు

**– కలెక్టర్ సుమిత్‌కుమార్**

**చిత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** జిల్లాలో రెండు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కావడం ద్వారా ప్రాథమిక, మాధ్యమిక విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుపై శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయాలకు సంబంధించి ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ పూర్తయ్యిందని, అలాగే విద్యార్థుల ప్రవేశాలకు సంబంధించిన లాటరీ విధానం విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియతో అందుబాటులో వున్న అన్ని సీట్లు భర్తీ అయ్యాయన్నారు. ఇక పాఠశాల ప్రారంభానికి అవసరమైన తాత్కాలిక భవనాల ఏర్పాటు ప్రక్రియ సైతం పూర్తయ్యిందని, చిత్తూరు పాత స్కిల్ సెంటర్‌ను తాత్కాలిక వసతిగా ఏర్పాటు చేయగా, కుప్పంలో ద్రవిడ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. రెండు కేంద్రీయ విద్యాలయాల్లో వచ్చే వారం నుండి క్లాసులు ప్రారంభం కానున్నాయని, జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ఈ కేంద్రీయ విద్యాలయాలు ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు : ఎస్పీ

**చిత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు, ఖైనీలు వంటి పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ అనే పేరుతో విద్యాసంస్థల సమీపంలోని పాన్, కిరాణా షాపుల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆయన పోలీసులను ఆదేశించారు. 2026 జనవరి నెల నుండి ఇప్పటి వరకు ప్రత్యేక తనిఖీల్లో 612 కేసులు నమోదు చేసి 69,500 రూపాయలు జరిమానా విధించడం జరిగిందన్నారు. జిల్లాలోని విద్యాసంస్థలకు సమీపంలోని పాన్, కిరాణా షాపుల్లో సిగరెట్లు, నిషేధిత ఖైనీ, గుట్కా, మత్తు కల్గించే ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విదేశీ విద్యకు అపోలో వేదిక

**చిత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

విదేశీ విద్యకు చిత్తూరు అపోలో యూనివర్సిటీ వేదికగా నిలుస్తోందని వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ వినోద్‌భట్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో అంతర్జాతీయ విద్య, గ్లోబల్ కేరీర్ అవకాశాలపై అవగాహన పెంపొందించడానికి ది అపోలో యూనివర్సిటీ శుక్రవారం నిర్వహించిన కార్యక్రమం విజయవంతం అయ్యింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ లీసెస్టర్ భాగస్వామ్యంతో నాలుగురోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు విదేశీ విద్యా విధానం, అకాడెమిక్ అవకాశాలు, కెరీర్ మార్గదర్శనం, యూకే సంస్కృతిపై సమగ్ర అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆఫ్ లిసెస్టర్ నుండి వచ్చిన నిపుణులు విద్యార్థులతో మమేకమై గ్లోబల్ ఎడ్యుకేషన్ వ్యవస్థ, కోర్సుల నిర్మాణం, అంతర్జాతీయ అవకాశాలపై వివరించారు. ఈ కార్యక్రమంను ప్రోగ్రాం కో–అర్డినేటర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.వివేకానందన్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్, యూనివర్సిటీ ఫ్యాకల్టీ సభ్యులు సమన్వయం చేశారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**గుడిపాల.ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**



తమిళనాడు అక్రమ రేషన్ బియ్యాన్ని గుడిపాల మండలంలో అక్రమంగా నిల్వ చేసి తరలిస్తుండగా గుడిపాల ఎస్సై రామ్మోహన్ శుక్రవారం దాడులు నిర్వహించి సీజ్ చేశారు ఎస్ఐ రామ్మోహన్ తెలిపిన వివరాలు మేరకు తమిళనాడు నుండి అక్రమంగా రేషన్ బియ్యాన్ని మండలంలోని కుప్పిగానిపల్లి పంచాయతీలో రామకృష్ణ అనే వ్యక్తి ఇంటిలో నిల్వ చేసుకొని అక్కడి నుండి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని సమాచారంతో ఎస్సై రామ్మోహన్ సిబ్బందితో దాడి చేయగా మండలంలోని కందగిరి కొండ బుచ్చన కండ్రిగ పరిసర ప్రాంతాల్లో బొలెరో వాహనంలో బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా విచారణలో భాగంగా వాహనం పలమనేరుకు చెందినటువంటి సద్దాం అనే వ్యక్తిని ఇతను యాదమరి గుడిపాల చిత్తూరు పలమనేరు కుప్పం ప్రాంతాల్లో రేషన్ బియ్యం సేకరించి అక్రమంగా వ్యాపారం చేస్తుంటాడని తెలిపారు దాడి చేసిన బొలెరో వాహనంలో 70 బస్తాల బియ్యం అనగా 3500 కిలోల అక్రమ రేషన్ బియ్యాన్ని చేసినట్లు వీటి విలువ సుమారు రెండు లక్షల మరియు ఆటో విలువ మూడు లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు బియ్యం అక్రమంగా సేకరించినటువంటి చిత్తూరు గంగాసారం కు చెందిన రాజేష్ మండలంలోని బుచ్చన్న కండ్రిక కు చెందిన రామకృష్ణ పలమనేరుకు చెందిన బియ్యం స్మగ్లర్ సద్దాం అనే వ్యక్తి మీద కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు జిల్లా ఎస్పీ తుషార్ డుడి డిఎస్పి వెంకటనారాయణ పర్యవేక్షణలో మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు కార్యక్రమంలో ఏఎస్ఐ మునివేలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారుఫోటో రైట్ అప్...

## పిహెచ్‌సిల్లో సమస్యల పరిష్కారంకు చర్యలు: కడ పి.డి.

**కుప్పం, ఏ ప్రిల్ 17 ప్రభాతవార్త:**



కుప్పం నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని కడ పి.డి. వికాస్ మర్మత్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మల్లానూరు పిహెచ్‌సిని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సికి బెడ్లు అవసరం ఉన్నాయని వైద్యులు తెలిపారు. అలాగే ఐదుమంది ఎఎన్ఎంలకు ఒక్కరే ఉన్నారని పిడికి తెలిపారు. అలాగే వాచ్‌మెన్‌ను నియమించాలని కోరారు. అలాగే నీటి సమస్య పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం పిడి మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఏర్పాటుచేసిన సంజీవని ప్రాజెక్టును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కడ సభ్యుడు రామచంద్ర, నేతలు రమేష్, దాము, కల్లై, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం కడ పి.డి. పైపాళ్యం, కొత్తపల్లి పిహెచ్‌సిలను స ందర్శించారు.

# చిత్తూరు డివిజన్

**చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,**

## సీఎం చంద్రబాబును కలిసిన గంగమ్మ గుడి ఛైర్మన్



**కుప్పం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కుప్పం శ్రీ తిరుపతి గంగమాంబ ఆలయ కమిటీ ఛైర్మన్ బి ఎం కె రవి చంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రిని కలిసిన ఆలయ ఛైర్మన్ రవిచంద్ర మే నెల 19, 20వ తేదీల్లో జరిగే అమ్మవారి జాతరకు రావాలని ముఖ్యమంత్రి కి ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానిం చారు. ఆలయం అభివృద్ధికి తీసుకుంటున్నచర్యల గురించి ఆయనముఖ్యమంత్రి కి వివరించారు.

## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన ఆర్టీసీ వైస్ ఛైర్మన్



**కుప్పం,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మండలంలోని మల్లనూరు గ్రామంలో ఇటీవల ప్రారంభించిన అన్న క్యాంటీన్‌ను శుక్రవారం ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ భోజనం చేస్తున్న మహిళలతో మాట్లాడారు. భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఐదు రూపాయలకే చక్కటి భోజనాన్ని నాణ్యతతో అందిస్తున్నారని పేర్కొంటూ మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. అన్న క్యాంటీన్ లోప్రజలకు శుభ్రమైన ఆహారాన్ని రోజు అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి ధన శేఖర్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ సతేంద్ర శేఖర్, దళిత నాయకుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లానూరులో వైకాపాకు షాక్!

### ఊరి గౌడుతో సహా 50 కుటుంబాలు తెదేపాలో చేరిక



**కుప్పం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మండలంలోని మల్లనూరు పంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఊరి గౌడు శక్తిగౌండర్‌తో సహా దాదాపు 50 కుటుంబాలు శుక్రవారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రభుత్వ విప్, కడ పీఏసీ ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికె ఎం వుడా ఛైర్మన్ పికెఎం ఛైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, ఏపీఐసీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, టీటీడీ డైరెక్టర్ వైద్యం శాంతారామ్, జిల్లా అధికార ప్రతినిధి సాంబశివం తదితరులు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శక్తిగౌండర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు .కార్యక్రమంలో కడ సభ్యుడు రామచంద్ర, మాజీ ఏఎంసీ ఛైర్మన్ సతేంద్ర శేఖర్ ,స్థానిక నాయకులు విభూషణ్ ,మోహన్, ప్రకాష్, రాజ్ కుమార్ ,గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేడీసీలో ఐదురోజుల వైజ్ఞానిక వర్క్ షాప్




**కుప్పం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** కుప్పం డిగ్రీ కళాశాలలో కోర్ ప్రిన్సిపల్స్ అఫ్ ఎంబెడెడ్ కంప్యూటింగ్ అనే అంశంపై ఐదు రోజులు వర్క్ షాప్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ రిసోర్స్ పర్సన్‌గా ప్రొఫెసర్ అమ్ములు ( ద్రావిడ యూనివర్సిటీ) హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ ను బీసీఏ, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఛైర్‌పర్సన్ శాంతా నాగరాజ్, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబెడెడ్ ఇంటెలిజెన్స్ ద్వారా నూతన ఆవిష్కరణలకు దారి తీసే దిశగా ఈ వర్క్ షాప్ ముఖ్యపాత్ర పోషిస్తుందని, ప్రతి విద్యార్థి నిబద్దతతో ఉపయోగించు కుని తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ వర్క్ షాప్ లో కో రిసోర్స్ పర్సన్స్ గా కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ కు చెందిన డాక్టర్ సంతోష్ మరియు ఇన్నోస్టెమ్ ట్రైనర్ జాఫర్ సాదిక్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ వర్క్ షాప్ చివరి రోజున విద్యార్థులు ఎంబెడెడ్ కంప్యూటింగ్ కు సంబంధించిన పలు వైజ్ఞానిక ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ఆర్ అండ్ డి డైరెక్టర్ మరియు డాక్టర్ కోదండ రామయ్య విచ్చేసి విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలో పలు సూచనలు ఇచ్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన విభాగాధిపతులు సి.యం .హరి , పి.సుబ్రమణ్యం ను కళాశాల ప్రిన్సిపల్ డి. సుధారాణి అభినందించారు.

## విద్యుత్ సమస్యలకు వెంటనే పరిష్కారం



**రామకుప్పం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** రైతన్నలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తామని రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, డైరెక్టర్లు మనోహర్,సతీష్ పాల్గొన్నారు. శుక్రవారం మండలంలోని గూలిపల్లి గ్రామంలో రైతులకు లో వోల్టేజ్ నివారణకు రెస్కో పాలకవర్గం చొరవతో ఉచితంగా నూతన 100 కే.వి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి అమర్చారు. ఎండల తీవ్రతతో రైతులకులో వోల్టేజ్ కారణంగా మోటర్లు మరమ్మత్తులకు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నియోజకవర్గంలో ఎక్కడ కూడా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. గూలి పల్లిలో ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ పరిధిలోని రైతులు రెస్కో పాలకవర్గానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు రామ్మూర్తి, జయశంకర్, టిడిపి యువత అధ్యక్షుడు బాలకృష్ణ,కో క్లస్టర్ ఇంచార్జ్ శంకరాచలం, రైతు ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు మనీష్, నేతలు మహేంద్ర నాయుడు, కృష్ణప్ప,పద్మనాభరెడ్డి, లోకేష్ ,మురుగేష్ పాల్గొన్నారు.

## కలెక్టరు ఆశీస్సులందుకొన్న దీప్తిమై

**చిత్తూరురూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



చిత్తూరు పట్టణం, చైతన్య జూనియర్ కళాశాలలో చదువుతున్న బిసి సంక్షేమ సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షణ్ముగం మనువరాలు దీప్తిమై ఇంటర్ బైపిసి నందు 988 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరచింది. ఈ సందర్భంగా దీప్తిమై శుక్రవారం జిల్లా కలెక్టరు సుమిత్‌కుమార్‌ను ఆయన కార్యాలయంలో కలసి ఆశీస్సులు అందుకొంది. విద్యార్థి దశలోనే ఇటువంటి అత్యుత్తమ ఫలితాలు సాధించడం ఎంతో ప్రశంసనీయమని, ఇంటర్మీడియట్‌లో చూపిన పట్టుదల ఉన్నత విద్యలో కూడా కొనసాగించాలని కలెక్టరు సూచించారు. కాగా సహచర విద్యార్థులు, ఉపాధ్యాయులు, కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరణ



**చిత్తూరురూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాదర్బార్‌లో శుక్రవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం చేపట్టారు. చిత్తూరు రూరల్ ఎంపిడివో శ్రీనివాసులు, మున్సిపల్ డిఈ రమణ, జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టరు గురజాల చెన్నకేశవులునాయుడు, నగర అధ్యక్షుడు నరేష్, గుడిపాల మండల ఎంపిపి హరి, వెంకటేష్‌యాదవ్, నీరజాక్షులునాయుడు, అశోక్‌యాదవ్‌లు ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## మండల బూత్ కమిటీ అధ్యక్షుడిగా నాగిరెడ్డి

**పుల్లంపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**



పుల్లంపేట మండల బూత్ కమిటీ అధ్యక్షులుగా నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేసినట్లు తెలిపారు వైఎస్ఆర్ సీపీ పార్టీ కోసం పార్టీ ఆవిర్భావించిన నాటి నుంచి నేటి వరకు వైసీపీ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో కృషి చేసినందుకు గాను ఆయనకు ఈ పదవిని కేటాయిస్తూ వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ చేశారు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాజంపేట పార్లమెంటు సభ్యుడు పీవీ మిథున్ రెడ్డి కి రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పుల్లంపేట మండల అధ్యక్షుడు ముద్దా బాబుల్ రెడ్డి లకు ఈ పదవి రావడానికి సహకరించిన వారందరికీ సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు వాటి కోసం అంకితభావంతో పని చేస్తారని ఆయన తెలిపారు

## సమస్యలు తెలపండి...పరిష్కారం పొందండి : రూపానంద

**రైల్వేకోడూరు, రూరల్ ఏప్రిల్ 17ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తెలిపి పరిష్కారం పొందాలని రైల్వేకోడూరు టిడిపి నాయకులు రూపనంద రెడ్డి అన్నారు. ప్రతివారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎన్నో సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యంగా సంబంధిత సమస్యలను తీసుకొని వెంటనే అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించే దిశగా ముమ్మారంగా పనిచేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, రోడ్లు తదితర వాటిపై పరిష్కార దశగా ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రైల్వేకోడూరు తిరుపతి రోడ్డు మరియు రెడ్డివారిపల్లి బ్రిడ్జి పనులు పూర్తిస్థాయిలో పెండింగ్లో ఉన్నాయని వీటి పట్ల నాయకులు కూడా శ్రద్ధచూపి తిరుపతి రోడ్డును బాగు చేయాలని రైల్వేకోడూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సంబంధిత తెలుగుదేశం పార్టీ నేత రూపనందరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎన్నో ఏళ్లుగా తిరుపతి రోడ్డు గుంతల మయం ఉందని ఏ నాయకుడు పట్టించుకున్న సందర్భాలు లేవని ఇప్పటికైనా రైల్వేకోడూరు రెడ్డివారిపల్లి బ్రిడ్జిని వేగవంతముగా పూర్తి చేయాలని కొంతమంది ప్రజాదర్బార్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ బీసీ నేత కమతం నాగరాజు, తల్లెం రమణ రెడ్డి, చంద్రశేఖర్ రాజు, మలిశెట్టి మురళీధర్ గౌడ్, సూరపరాజు సుబ్బరాజు, పందేటి వెంకటరామరాజు, డీకే ఆర్, పటాన్ మోలా, తాసిల్దార్ అమర్నాథ్, తిరుపతి శేఖర్, ఆకేపాటి సుకుమార్రెడ్డి, ఉంగరాల శ్రీధర్ కుమార్, పోకలమని, తిప్పన రాజశేఖర్ తో పాటు నియోజకవర్గానికి చెందిన కూటమినేతల పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై అవగాహన : రూరల్ సిఐ

**రైల్వే కోడూరు రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**



రైల్వే కోడూర్ మండలంలోని బుడుగుంట పల్లి పంచాయతీ సమతా నగర్లో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అసాంఘిక కార్యక్రమాల పట్ల మహిళలు జాగ్రత్తలు పాటించి ప్రభుత్వం నిర్వహిస్తున్న స్త్రీశక్తి ద్వారా మహిళలు సమాజంలో అప్రమత్తంగా ఉండాలని ప్రతి సంఘటన వెనక మహిళలు తగు జాగ్రత్తలు తీసుకొని ఏవైనా అనుమానాలు వస్తే తప్పక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చని వారు తెలిపారు. ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలపైన మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలపైన మరియు మాదకద్రవ్యాల వినియోగం పైన వాటి దుష్ప్రభావాలు పైన, సైబర్ నేరాలపైన, రోడ్డు యాక్సిడెంట్లపై మెలకువగా అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్ రెడ్డి, ఆర్ ఐ లక్ష్మీదేవి, డాక్టర్ శ్రీనిజ, అడ్వకేట్ రెడ్డయ్య, ఐసిడిఎస్ స్టాఫ్ యశోద, వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బల్లెట్ ట్రైన్ ర్యాలీ విజయవంతం

పలమనేరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:




పలమనేరులో బుల్లెట్ ట్రైన్ స్టాపింగ్ ఏర్పాటు చేయాలని పలమనేరు పరిరక్షణ సమితి చేపట్టిన ర్యాలీ విజయవంతమైంది. చెన్నై నుండి బెంగళూరు వెళ్ళే బుల్లెట్ ట్రైన్ పలమనేరులో ఆపాలని పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అఖిలపక్షం నిర్వహించిన ర్యాలీకి హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు. మహిళలు, వివిధ కళాశాలల విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చారు. ఎన్జిఒ భవనం నుండి ప్రారంభమైన ర్యాలీ జవిళివీధి, బజారువీధి, గంగమ్మగుడి వీధి మీదుగా మున్సిపల్ కాంప్లెక్ వద్ద శ్రీ కృష్ణదేవరాయల విగ్రహం వరకు సాగింది. అనంతరం నెహ్రూ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి తమ ఆకాంక్షను సమైఖ్యతను చాటి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర పభుత్వాలు వెంటనే స్పందించాలని లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మధుకాలేజీ అధినేతకృష్ణమూర్తిరెడ్డి, సాయి చైతన్య కాలేజీ అధినేత వెంకటర మణారెడ్డి పరిరక్షణ సమితి నాయకులు విజయకుమార్, రామచంద్ర, పొన్నుడి, శ్రీపురం సీతా రామయ్య, సన్నీరాజు, వీరభద్రగౌడు, సురేంద్ర, గిరీష్, వెంకట్, సుబాష్ తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులుగా పుష్పలత

**చిట్వేలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా రాపూరు మండలం పెనుశిలకొనలోవెలసియున్నశ్రీలక్ష్మినరసింహస్వామీ దేవస్థానంలోఈనెల 27నుంచి మే 3వ తేదివరకు జరుగనున్న బ్రహ్మోత్స వాల సందర్భంగా ఏర్పాటుచేసిన సేవా కమిటీలో చిట్వేలికి చెందిన బొంతల.పుష్పలతను సభ్యులుగా ఎంపిక చేశారు. దేవాధాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ నాపై నమ్మ కంతో సేవా కమిటీలో సభ్యత్వం కల్పించేందుకు సహాయపడిన శాసనసభ్యులు అరవ శ్రీధర్ కు, టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.బ్రహ్మోత్స వాలవిజయవంతానికి తనవంతు కృషచేస్తానన్నారు.

## ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం





**కార్వేటినగరం,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె.చలపతిరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వార్షికోవ త్సవం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా కార్వేటినగరం సబ్– ఇన్స్పెక్టర్ తేజస్విని,సిఆర్సి ప్రధానోపాధ్యాయులు నాధమునిరెడ్డి, చెంగల్రాజు, సుబ్రమణ్యం, రవిచంద్రారెడ్డి, గోపాల్రెడ్డి, హేమచంద్రారెడ్డి, భీమారావు, శేఖర్, తిరుమలరెడ్డి,యస్యంసి చైర్మన్ సురేష్లు పాల్గొన్నారు.ఈ సంధర్బంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన ఇంగ్లీష్ విద్య అందుతుందని ప్రయివేటు పాఠశాలలు కాకుండా ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించాలని పిలుపునిచ్చారు.ఆటల పోటీలలో మొదటిస్థానం సాధించిన విద్యార్థులకు కార్వేటినగరం ఎస్ఐ తేజస్విని తన స్వంత ఖర్చులతో బహుమతులు అందజేశారు.ఆ తరువాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఆటపాటలతో గ్రామస్తులను,తల్లిదండ్రులను అలరించారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

చిత్తూరు హెల్త్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త;... అందుబాటులో 5, 080 మెట్రిక్ టన్నుల యూరియా.. జిల్లా వ్యవసాయ శాఖ జేడీ మురళి వెల్లడి జిల్లాలో యూరియాకు కొరతలేదని, ఈ విషయంపై రైతులు ఆందోళనకు గురి కావలసిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ( జేడీ ) ఐ మురళి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని ఆయా రైతు సేవా కేంద్రాలలో 563, ప్రైవేటు విక్రయ కేంద్రాలలో 739, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలో 101, మార్క్ ఫెడ్ గోడౌన్ లో 3, 177, రవాణాలో 500 మెట్రిక్ టన్నుల చొప్పున యూరియా ఉందని వెల్లడించారు. రైతులు ఎటువంటి తొందరపాటుకు గురి కాకుండా, ఆందోళన చెందకుండా తమకు సమీప ప్రాంతాల్లో అందుబాటులో ఉండే విక్రయ కేంద్రాలకు వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు యూరియాను కొనుగోలు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా అధికంగా విక్రయించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని జేడీ హెచ్చరించారు.

## మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సత్యవేడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: సత్యవేడు నియోజకవర్గంలో డ్వాక్రా మహిళల సాధికారతకు ప్రభుత్వం మరో అడుగు ముందడుగు వేసింది. మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత డిజిటల్ దిశగా తీసుకెళ్లేందుకు సంఘ మిత్రలకు ఉచిత మొబైల్ ఫోన్లను ఎమ్మెల్యే ఆదిమూలం అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని సంఘమిత్రలకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. అక్కా చెల్లెమ్మలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులకు సంఘమిత్రలు అందుబాటులో ఉంటూ వారికి సకాలంలో రుణాలు మంజూరు చేయించాలని, ఎప్పటికప్పుడు లెడ్జర్లు నింపి లెక్కలు సరిచూడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధిలో సంఘమిత్రలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం 271 మందిసంఘ మిత్రలకు సాంసంగ్ మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఫోన్లతో పాటు స్క్రీన్ గార్డ్, పౌచ్, ట్యాగ్ వంటి ఉపకరణాలను కూడా అందజేశారు. సంఘ మిత్రలు తమ పరిధిలోని మహిళా సంఘాలు, సభ్యులకు మరింత చేరువ కావడానికి ప్రభుత్వం వారికి ఉచితంగా మొబైల్ ఫోన్లను పంపిణీ చేస్తోందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని, మరింత చురుగ్గా సంఘ మిత్రలుసేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కేవీబీ పురం, వరదయ్యపాళెం, బుచ్చినాయుడు కండ్రిగ మండలాలకు చెందిన సంఘమిత్రలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సత్యప్రసాద్ని కలసిన కూరపాటి

**సత్యవేడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగానూతనంగా ఎన్నికైన తిరుపతి జిల్లా ఇన్చార్జి మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ని సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ కూరపాటి శంకర్రెడ్డి శుక్రవారం విజయవాడలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగాసత్యవేడు నియోజకవర్గం లోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానాలపై మంత్రి అనగాని సత్యప్రసాద్ పలు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలియజేశారు.



## హత్యాయత్నం కేసులో ముద్దాయి అరెస్టు



**సత్యవేడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** సత్యవేడు మండలంలో కుటుంబ విబేధాల నేపథ్యంలో జరిగిన హత్యాయత్నం కేసులో ముద్దాయి జి.నాగరాజు(39)ని పోలీసులు అరెస్టు చేశారు. సత్యవేడు పోలీస్స్టేషన్లో నేర సంఖ్య 39/2026గా భారతీయ న్యాయ సంహిత 109(1) ధారా కింత కేసు నమోదు చేఇసనట్లు తెలిపారు. అత్తికాయల వీధిలో అద్దె ఇంటిలో నివసిస్తున్న నాగరాజుకు అతని అత్తమామలైన ఏ.మురుగన్(46), చిత్రలతో ఆర్థిక విషయాలపై కొంత కాలంగా విబేధాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మార్చి 27వ తేదీ తన భార్య అనారోగ్యాన్ని తెలుసుకునేందుకు ఇంటికి వచ్చిన అత్త చిత్రతో వాగ్వాదం చోటు చేసుకుని, ఆగ్రహానికి లోనైన నాగరాజు కట్టెతో ఆమె తలపై పలుమార్లు కొట్టి గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఆమె మృతి చెందుతుందని భావించి అక్కడి నుంచి పరారైనట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సత్యవేడు పోలీసులు, వలయం పరిశీలకుడు ఎం.మురళి ఆదేశాల మేరకు ఉప పరిశీలకురాలు బి.లావణ్య ఆధ్వర్యంలో గాలింపు నిర్వహించి, ఏప్రిల్ 16వ తేదీన వెంకటగిరి పట్టణంలోని కుమ్మరవీధిలో ముద్దాయిని అదుపులోకి తీసుకున్నారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలను శుక్రవారం సత్యవేడు పోలీస్స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉప పరిశీలకురాలు బి.లావణ్య వెల్లడించారు. ఇదే కేసులో ముద్దాయి నకిలీ విలేకరిగా చలామణి అవుతూ సత్యవేడు ప్రాంతంలో పలు అవినీతి, అక్రమ కార్యకలాపాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.

## నిజమైన కూలీలబాధ్యత క్షేత్ర సహాయకులదే



**విజయపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** నిజమైన కూలీలను గుర్తించిఉపాధిహామీ పనులు చేపట్టిన వారిని ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత క్షేత్ర సహాయకులదే అని ఎంపీడీవో హరిప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర సహాయకులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం వేసవి దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి క్షేత్ర సహాయకుడు కూడా స్వీయ జనగణన చేసుకుని, కాస్త నాలెడ్జ్ ఉండేవారికి కూడా విషయం చెప్పి చేయించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవోతో పాటు ఉపాధిహామీ ఏపీవో కవిత, జూనియర్ ఇంజనీర్ మధుబాబు, పలువురు ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడి...అమ్మఒడి లాంటిది

**కేవీబీ పురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులను కల్పిస్తున్నట్లు ఎంఈవో రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కేవీబీ పురం ఉన్నత పాఠశాలలో కళత్తూరు దళితవాడ విద్యార్థులను ఎంఈవో ఆదేశాల మేరకు కేవీబీపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్ తల్లిదండ్రులతో కలసి చేర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగ్లు, షూస్ ఉచితంగా అందిస్తున్నట్లు, అదే విధంగా నాణ్యమైన భోజనంతో పాటు పౌష్టికాహారం లోపం లేకుండా చూడడానికి వారానికి 5 కోడి గుడ్లు, మూడు చిక్కిలు, మూడు రోజులు రాగిజావ అందిస్తు న్నట్లు తెలిపారు. విశాలమైన కేవీబీ పురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్చాలని తల్లిదండ్రులను కలసి ఒప్పించి చేర్పించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూనాటి సురేష్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏళుమలై, స్వాతి, ఉపాధ్యాయులు విజయభాస్కర్, కృష్ణ, ప్రకాష్, సీఆర్పీ సూపర్ తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

**కేవీబీ పురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

కేవీబీ పురం మండలం రాయపేడు సర్పంచ్ పన్నూరు బాలాజీ తండ్రి రోశయ్య శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ సమాచారం తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం స్వగ్రామం రాయపేడుకు చేరుకుని రోశయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాలాజీ కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎంపీపీ మనీ, పలువురు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు బాలాజీ కుటుంబానికి సంతాపం తెలిపారు.

## ప్రభుత్వ బడికి ఛలో...ఛలో

**పుత్తూరు రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్.కుమార్ల ఆదేశాల మేరకు ప్రభుత్వ బడికి ఛలో..ఛలో... కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఎఫ్ఎస్) పరమేశ్వరమంగళం, పుత్తూరు పాఠశాల ఉపాధ్యాయులు కొలతూరు భాస్కర్ శుక్రవారం పరమేశ్వర మండలంపాఠశాల పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికి సందర్శించారు. ప్రభుత్వ బడి కోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను తల్లిదండ్రులకు తెలియజేసి 1వ తరగతిలో 5 మంది నూతన విద్యార్థులను చేర్పించారు. ప్రైవేటు పాఠశాలకు వెళుతున్న ముగ్గురు విద్యార్థులు చేర్పించడానికి తల్లితండ్రులు సుముఖంగా ఉన్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## ఘనంగా మంగళంపేట ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం

పులిచెర్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

మండలంలోని మంగళంపేట ఆదర్శ పాఠశాలలో శుక్రవారం మండల విద్యాశాఖాధికారులు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, సిఆర్సి ప్రధానోపాధ్యాయులు ఫజురుల్లా, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మోహన్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ సిద్ధరామయ్య ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, దానితో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు చాలా ముఖ్యమని తెలియజేశారు. పోకల తాతయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో పిల్లలకు నిర్వహించే బోధన కార్యక్రమాలను, కృత్యాలను గురించి మాట్లాడుతూ వాటిని విద్యార్థుల ద్వారా చేయించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి వారి పల్లె ప్రధానోపాధ్యాయులు మణిశంకర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శంకర్, పిబి. చక్రధర్ బాబు, మాజీ సర్పంచ్ మధు, పూర్వ విద్యార్థులైన గోపాల్, ముని రాజ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## లిడ్క్యాప్ భూములపై అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి



**తిరుపతిరూరల్, ఎప్రిల్17 ప్రభాతవార్త:** దామినేడు గ్రామంలోని లిడ్క్యాప్ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ లిడ్క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిటీ నేతలు తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కమిటీ చైర్మెన్ పి.సుబ్బయ్య మాట్లాడుతూ 1973–74లో చర్మకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కేటాయించిన భూములను దొంగ పట్టాలతో ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిం చారు. దీనివల్ల లబ్దిదారులకు అన్యాయం జరుగుతుందన్నారు. కొంతమంది వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించి, ప్రభుత్వ భూములపై కోర్టు వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. గతంలో కూడా ఇలాంటి అక్రమాలకు పాల్పడ్డారని నాయకులు పేర్కొన్నారు. భూ కబ్జాలకు పాల్పడుతున్నవారిని వెంటనే అరెస్ట్ చేసి, అక్రమంగా సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్దఎత్తున అందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ యువజన సంఘం నాయకులు గౌడుపేరు చిట్టిబాబు, వాలముని, సుధాకర్బాబు, కాటయ్య, మాదిగ సంక్షేమ నాయకులు కారుమంచి మునిరామయ్య, ఆది జాంబవ కమిటీ టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అసభ్య వాఖ్యలపై మోహిత్రెడ్డి అగ్రహం

### –ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు సరికాదు



**తిరుపతిరూరల్, ఎప్రిల్17 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే పులివర్తి నాని చేసిన వాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. తమ కుటుంబంపై అసభ్యంగా మాట్లాడారని ఆరోపిస్తూ...చంద్రగిరి వైసిపి సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలకు తగిన కౌంటర్ ఇచ్చి ప్రజల ముందుంచామని తెలిపారు. చంద్రగిరి ప్రజలు సౌమ్యులని, వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం సరికాదని ఆయన హెచ్చరించారు. 2021లో తమతో ఎలాంటి సంభాషణలు జరగలేదని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. గతంలో అసెంబ్లీలో జరిగిన చర్చలను గుర్తు చేస్తూ...ప్రముఖ నాయకులతో జరిగిన పరిచయాలను ప్రస్తావించారు. టిటిడి మాజీ చైర్మెన్ భూమన కరుణాకర్రెడ్డితో తమకు సత్సంబంధాలు ఉన్నాయని, పెద్ద నాయకుల పేర్లు ప్రస్తావిస్తూ అనుమానాలు వ్యక్తం చేయడం తగదన్నారు. వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నించడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని మండిపడ్డారు. స్టోన్ క్వారీ, ప్యాక్టరీ వ్యవహారాల్లో తమపై ఆరోఫణలు అవాస్తమని ఖండించారు. గతంలో ఉన్న సంబంధాలను విస్మరించి, ఇప్పుడు విమర్శలు చేయడం విచారకర మన్నారు. అక్రమ లిక్కర్ కేసుల నేపథ్యంలో కూడా ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదన్నారు. ప్రెస్మీట్లలో వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు. ఇదివరకు ఎన్నడూ జరగని విధంగా చంద్రగిరి నియోజకవర్గంలో భూ ఆక్రమణలు ఎక్కువైనాయని, ఎమ్మెల్యే నాని ఆక్రమణలపై బుక్ రిలీజ్ చేస్తామని తెలిపారు. ప్రజలు అన్ని విషయాలను క్షుణ్ణంగా గమనిస్తున్నారని, భవిష్యత్లో తగిన తీర్పు ఇస్తారన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి మాధవరెడ్డి, పేరూరు మాజీ సర్పంచ్ దామినేటి కేశవులు, వైసిపి రూరల్ అధ్యక్షుడు కొత్తపాటి మునీశ్వరరెడ్డి, చంద్రశేఖర్రెడ్డి, భానుకుమార్రెడ్డి, చిన్ని యాదవ్ పాల్గొన్నారు.

## బృందమ్మ పరామర్శించ



**రేణిగుంట ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మాజీ మంత్రి దివంగత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరం నుండి శస్త్ర చికిత్సకు వెళ్లిన 24 మందిని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వైద్యులు ఉచితంగా 24 మందికి కంటి శాస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించినందుకు బృందమ్మ వైద్యులను సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, రేణిగుంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ చిన్నారెడ్డి, మైనార్టీ నాయకులు నవాబు, క్లస్టర్ ఇంచార్జి డి.పుష్పనాదం, అన్నాసంపల్లి టిడిపి సీనియర్ నాయకులు కాపీ రెడ్డి నాదముని రెడ్డి, భాస్కర్ రెడ్డి, కన్నన్ రెడ్డి, కొరియర్ రవి, మైనార్టీ నాయకులు నెల్లూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు...

## మహిళా బిల్లులో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి



***రేణిగుంట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*** పార్లమెంట్లో ప్రవేశపెట్టబోయే 33 శాతం మహిళ బిల్లునందు బిసి మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూల వెంకటాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కువమంది బీసీ మహిళలు ఉన్నారని 33 శాతం మహిళ బిల్లులో బీసీ మహిళలకు కోటా కల్పించకపోతే బీసీలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. రిజర్వేషన్ల నందు బీసీ మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించకపోతే ఉన్నత వర్గ మహిళల పై పోటీ చేసి బీసీ మహిళ గెలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పనిసరిగా బీసీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గంగయ్య, రేణిగుంట మండల యువనేత ఎంజి రెడ్డి, శ్రీకాంత్, వరలక్ష్మి, వెంకటేష్, తదితర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శిగా త్యాగరాజు



***రేణిగుంట ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*** రేణిగుంట పట్టణం బలిజ కుల సంఘం సీనియర్ నాయకులు త్యాగరాజు రాయల్ ను రాయల్ పీపుల్ ఫ్రంట్ ఆర్పిఎఫ్ కమిటీ నందు ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శిగా నియమించారు. త్యాగరాజు రాయల్ నియామకం ఆర్పీఎఫ్ కమిటీ జాతీయ అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రాయల్, జాతీయ కాపు సంఘం జాతీయ ప్రచార కార్యదర్శి గోపి రాయల్ సమక్షంలో జరిగింది. రెడ్డిశేఖర్ రాయల్, గోపి రాయల్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా త్యాగరాజు రాయల్ మాట్లాడుతూ బలిజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. బలిజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. తనకు పదవి రావడానికి సహకరించిన రెడ్డి శేఖర్ రాయల్, గోపి రాయల్ కు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



***సత్యవేడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*** సత్యవేడు నియోజకవర్గం సత్యవేడు మండల పరిధిలోని ప్రజలకు మెరుగైన వసతులు కల్పనే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే ఆదిమూలం స్పష్టం చేశారు. శుక్రవారం సత్యవేడు మండలం చమర్తి కండ్రిగలో విద్యుత్శాఖ నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్స్టేషన్ని ఎమ్మెల్యే అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు, రైతులకు ఎల్లవేళలా విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఇక్కడ విద్యుత్ సబ్స్టేషన్కు కృషి చేసి ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఇందుకు సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు, ప్రభుత్వానికి ఎమ్మెల్యే ఆదిమూలం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష అభిషేకాలు

**పుత్తూరు రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



పుత్తూరు మండలపరిధిలోని ఎగువ కనకంపాళెం గ్రామంలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా అమ్మవారికి, అలాగే ఆలయ ఆవరణలో ఉన్న పరివార దేవతలకు కూడా అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఈ నెల 26వ తేదీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద శ్రీ రాజరాజేశ్వరి టైప్ రైటింగ్ అండ్ కంప్యూటర్ ఇన్స్టిటూనయట్ కూడా ప్రారంభమవుతుందని తెలిపారు.



## ఘనంగా పోషణ పక్షోత్సవాలు

తడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :సూళ్లూరుపేట స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తడ మండలం తడ సత్రం అంగన్వాడి కేంద్రం శుక్రవారం 8వ పోషణ పక్షోత్స వాలు ఘనంగా నిర్వహించారు గర్భవతులు బాలింత చిన్నపిల్లల తల్లులు అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అదేవిధంగా శిశువు ప్రారంభ దశ నుంచి ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని ఆరోగ్యం వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని సిడిపిఓ జ్యోతి కిరణ్, సూపర్వైజర్ లక్ష్మీ నారాయమ్మ గర్భవతులకు బాలింతలకు చిన్నపిల్లల తల్లులకు తెలియజేశారు పౌష్టికాహారంపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

## మహిళా బిల్లుతోమహిళా సాధికారతకు పట్టం : ఎమ్మెల్యే



సూళ్లూరుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం దిశగా అడుగులు పడటం దేశ చరిత్రలో ఒక గొప్ప మైలురాయి అనిదీంతో మహిళ సాధికారతకు పట్టం కట్టినట్లు అవుతుందని సుల్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. ఢిల్లీ పర్యట నలో ఉన్న ఆమె, రెండో రోజు పార్లమెంట్ పరి పరిణామాలపై స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళలు సమాజంలో 50 శాతం ఉన్నప్పటికీ, చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం విచారకరం. ఈ అంతరాన్ని తొలగించి, మహిళా సాధికారతకు బాటలు వేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయ మన్నారు. ఈ చారిత్రక నిర్ణయానికి నేను పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతున్నానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి అమోఘం అని తెలుగుదేశం పార్టీ మొదటి నుండి మహిళా పక్షపాతి అని గుర్తు చేస్తూ, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ బిల్లుకు అన్ని పార్టీల మద్దతు కూడగట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె కొనియాడారు. మహిళల అభ్యున్నతి కోసం ఇప్పటికే సీఎం అనేక లేఖలు రాశారని, వారి సాధికారతే నిజమైన సమాజ పురోగతికి మూలమని ఆమె స్పష్టం చేశారు. ఢిల్లీలో సాగుతున్న ఈ చర్చలు సఫలీకృతమై, బిల్లు త్వరలోనే చట్టంగా మారుతుందనే ధీమాను ఆమె వ్యక్తం చేశారు.

## చిట్టమూరులో నేడు ప్రజా దర్బార్

చిట్టమూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మండలం తహసిల్దార్ కార్యాలయం కేంద్రంగా శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొంటారని తహసిల్దార్ రామయ్య తెలిపారు. ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత ఆధారిత పత్రాలతో పాటు ఇతర సమస్యలు పై కార్యాలయంలో సంప్రదిం చాలని ఓ ప్రకట నలో ఆయన కోరారు. ముఖ్యంగా భూ సమస్యలు,నివేసిన స్థలాలు, పక్కా గృహాల మంజూరు, త్రాగునీరు వంటి సమస్యలు ఉన్నవారు ప్రజా దర్బార్ కార్యక్రమంలో తమ విన్నపాలను అందించి పరిష్కరించు కోవాల్సిందిగా తహసిల్దార్ ఈ సందర్భంగా మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నేడు గుణపాడులో మెగా కంటి వైద్య శిబిరం

చిట్టమూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మండలం గుణపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, (మెయిన్) ఆవరణలో నేడు శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం గుణపాడు ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు మురళి, విశ్రాంత ఉపాధ్యాయులు రామిశెట్టి సారధ్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఈ నేత్ర వైద్య శిబిరంలో నెల్లూరు వాసన్ ఐ కేర్, కోట పట్టణానికి చెందిన రమేష్ ఐ కేర్ సారథ్యంలో డాక్టర్ వి రమేష్ సిబిరానికి హాజరైన కంటి సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికి కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అనంతరం వారిలో దృష్టిలోపం ఉన్నవారికి అతి తక్కువ ధరకు కంటి అద్దాలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా కంటిలో శుక్లాలు పొరలు ఉంటే వారికి శనివారం మధ్యాహ్నం నుంచి నెల్లూరుకు తరలించి నెల్లూరు వాసన్ ఐ కేర్ నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి భోజన వసతి,కంటి మందులు, కంటి అద్దాలు ఉచితంగా ఇస్తామని కంటి ఆపరేషన్లు చేయించుకునేవారు ఆధార్ కార్డ్ ఆరోగ్యశ్రీ కార్డు తెచ్చుకోవాలన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన విద్యా కమిటీ చైర్మన్



నాయుడుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: విద్యా కమిటీ చైర్మన్ నెలవల చంద్రశేఖర్, హెచ్ఎం డాక్టర్ కట్టిన సుబ్రమణ్యం విద్యార్థులతో కింద కూర్చుని భోజనం చేసి, విద్యార్థుల అభిప్రాయా లు సేకరించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా నాయుడుపేట, ఎల్.ఏ. సాగరం లోని హైస్కూల్లో శుక్రవారం స్కూల్ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించడానికి స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ నెలవల చంద్రశేఖర్ మరియు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కట్టిన సుబ్రమణ్యం ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. తనిఖీలో భాగంగా వారు కేవలం వంటశాలను పరిశీలించడమే కాకుండా, విద్యార్థులతో కలిసి భోజన హాల్లో కింద కూర్చుని మధ్యాహ్న భోజనాన్ని భుజించారు. విద్యార్థులకు పెడుతున్న అన్నం, కూరలు నాణ్యతను స్వయంగా రుచి చూశారు. భోజనం రుచి, శుభ్రత గురించి వారు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుబ్రమణ్యం, చైర్మన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యమే మాకు ముఖ్యమని, భోజనం తయారీలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని వంట ఏజెన్సీ సిబ్బందిని హెచ్చరించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం, నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, పరిశుభ్రతను పాటించాలని వారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ఎమ్మార్వోని మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్లు



నాయుడుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మండల కార్యాలయానికి నూతనంగా విచ్చేసిన ఎమ్మార్వో యువరాజ్‌ను శుక్రవారం రేషన్ డీలర్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఫ్లవర్ బొకే అందించి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు లక్ష్మినారాయణ, శ్రీనివాసులు, సలీమ్, నజీర్ భాషా, మీనా, ప్రభావతి, గీత రాణి తదితరులు ఉన్నారు. అనంతరం లక్ష్మి నారాయణ మాట్లాడుతూ గతంలో పెళ్ళకూరు ఎమ్మార్వోగా పనిచేసిన యువరాజ్ నాయుడుపేట మండల కార్యాలయం లో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించడం జరిగిందని తెలియపరిచారు.

## ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ



తడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2024 ఏప్రిల్ నెల నుండి 2025 మార్చి నెల వరకు తడ మండల పరిధి జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సామాజిక తనిఖీ నిర్వహించారు. ఇదివరకే ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు జరిపిన సామాజిక తనిఖీ నివేదికను ప్రజావేదికపై చదివి వినిపించారు. రికార్డు పరంగా నమోదు చేసిన వివరాలు ప్రత్యక్షంగా ఉన్న కొలతలు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని జిల్లా ఉపాధి హామీ పిడీ శ్రీనివాస్ ప్రసాద్ కు సమర్పించారు మండల ఉపాధి హామీ సిబ్బంది జరిపిన అవకతవకలకు గుర్తించి సుమారుగా లక్ష రూపాయలు రికవరీ చేయాలని జిల్లా పిడి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్ నాయక్ ఎంపీపీ రఘు వైస్ ఎంపీపీ కుప్పంపాటి వెంకటేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## రైతులు రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

నాయుడుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: నాయుడుపేట మండలంలో రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న ఈ సర్వే ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాయుడుపేట మండల తహసిల్దార్ యువరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని గొట్టిప్రోలు పంచాయతీ కార్యాలయం వద్ద రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ గొట్టుప్రోలు గ్రామ పంచాయితీలో శనివారం నుండి రీ సర్వే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రైతులు రీ సర్వే అధికారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. రీ సర్వే జరుగుతున్న సమయంలో రైతు రైతులు వారి వారి పొలాల వద్ద ఉండి హద్దులు చూపించాలని తెలియజేశారు. రీ సర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వం ఉచితంగా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు. రైతులు రీ సర్వే అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొట్టిప్రోలు ఎంపీటీసీ సభ్యులు పల్లమాల రామిరెడ్డి, గొట్టిప్రోలు మాజీ సర్పంచ్ కె తిరుపాలు, గ్రామ రైతులు రఘురామిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గుండాల చిన్నయ్య, వెంకయ్య, పిట్ల శ్రీరాములు, బందిలి కస్తూరయ్య, వీఆర్వో వెంకయ్య మండల సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్ల వ్యవహారంలో...మరోసారి చెవిరెడ్డికి జైలు శిక్ష ఖాయం

- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి




తిరుపతి హెల్త్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : లిక్కర్ స్కాంలో జైలుకు వెళ్లిన చంద్రగిరి వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడా అవినీతిలో అలాగే దొంగ ఓట్లను చేర్పించిన వ్యవహారంలో మరోసారి జైలుకెళతారని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాను కక్షపూరిత రాజకీయాలకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్యే అయినప్పటి నుంచి నియోజకవర్గ అభివృద్ధి పైన, ప్రజా సంక్షేమం పైన దృష్టి సారించానని వెల్లడించారు. వెన్నుపోటుకు కేరాఫ్ చెవిరెడ్డి కుటుంబమని ఆయన ధ్వజమెత్తారు. చివరికి వైయస్ జగన్ కు తెలియకుండా లిక్కర్ స్కాంలో చెవిరెడ్డి 600 కోట్లు స్వాహ చేశాడని ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. చెవిరెడ్డికి సహకరించిన అధికారులు వారం రోజుల్లో సస్పెండ్ అవుతారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కక్షపూరిత రాజకీయాలు చేయకూడదని తాను తన పని చేసుకు పోతున్నానని అన్నారు.చెవిరెడ్డి చేసిన మోసం అర్థమైనందువల్లే వైయస్ జగన్ ఆ కుటుంబాన్ని దూరంగా పెట్టారని, చివరికి తాడేపల్లిలో చెవిరెడ్డికి క్యాబిన్ కూడా లేకుండా చేశారన్నారు. రాజకీయ విలువలు లేని చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను విమర్శించే అర్హత లేదన్నారు. మోహిత్ రెడ్డి తండ్రిని అడ్డుపెట్టుకుని అక్రమంగా కోట్లు సంపాదించాడన్నారు. మంత్రి లోకేష్ తన తండ్రి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టను పెంచేలా రాష్ట్ర ప్రగతికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో విద్యారంగ పటిష్టతకు విద్యార్థులు అభ్యున్నతికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తిని విమర్శించే అర్హత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి లేదని ముందు తన స్థాయి ఏమిటో తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.

## కుప్పంలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు

- ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పర్యాటక ప్రదేశమైన బొగ్గులరేవు ప్రాంతాన్ని ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడాఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పరిశీలి ంచారు. టూరిజ ం అభివృద్ధికి అవసరమైన భూములను పరిశీలించారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడారు. ఆహ్లాదకర అటవీ ప్రాంతంలో ఉన్న బొగ్గ్గులరేవు ప్రాంతంలో ఎకో టూరిజం ఏర్పాటుకు చర్యలు చేపడ్తామన్నారు. ఇక్కడి ప్రకృతి సహజ సిద్ధ వృక్షాలు, జలపాతం, ఆహ్లాదకర ప్రదేశం పర్యాటకులను ఆకర్షిస్తాయన్నారు. మున్ముందు బొగ్గులరేవు ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడ కల్పించాల్సి న మౌలిక వసతులు, స్థానికులకు లభించే ఉపాధి అవకాశాలపై చర్చించారు. ఇక్కడ టూరిజం అభివృద్ధి చేసే కుప ్పం మండలం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం బొగ్గ ్గులరేవు మ్యాప్‌ను ఎఫ్ఆర్వో జయశ ంకర్ వివరించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో తహశీల్దార్ చిట్టిబాబు, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి సాంబశివ ం, మాజీ సర్పంచులు రాజేంద్ర, సంజీవి,చిట్టిబాబు, మున్సి పల్ ఛైర్మన్ సెల్వరాజ్, కార్పోరేషన్ డైరెక్టర్లు మణి, శరవణ,వేణుగోపాల్, కాణిపాకం డైరెక్టర్ వసంతమ్మ, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, నేతలు కన్నన్, ధనశేఖర్, కృష్ణమూర్తి, విభూషణ్, రాజా, గుణశేఖర్ పాల్గొన్నారు.

## పొలాల్లో మంటలను... అదుపు చేస్తూ వ్యక్తి మృతి

పెళ్లకూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: పంట పొలాల్లో చెలరేగిన మంటలను ఆర్పుతూ ప్రమాదకరంగా మరణించిన సంఘటన పెళ్లకూరు మండలంలోని తల్వాయిపాడు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని తాల్వాయిపాడు గిరిజన కాలనీకి చెందిన చలపతి అనే వ్యక్తి రోజు లాగానే శుక్రవారం ఉదయం పొలంలో పనుల నిమిత్తం బండి. వెంకట రమణయ్య అనే వ్యక్తిని తీసుకుని పొలంలో పనుల కోసం అని బయలుదేరాడు. వారిద్దరూ పొలంలోపని చేసుకుంటున్న సమయంలో ఆకస్మాత్తుగా పక్క పొలంలో మంటలు చెలరేగడంతో వాటిని అదుపు చేయడానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తుల్లో బండి.వెంకట రమణయ్య(56) అనే వ్యక్తి మంటల్లో చిక్కుకుని బుగ్గయ్యాడు. ప్రమాద స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేసి చూడగా వెంకటరమణయ్య శవమై కనిపించాడు. ఈ విషాదకర సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న పెళ్లకూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వెంకట రమణయ్య భార్య లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## అల్తురుపాడు రిజర్వాయర్‌కు రూ. 679 కోట్లు మంజూరు

- ఎమ్మెల్యే రామకృష్ణ కృషి ఫలితమే




వెంకటగిరి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కృషి ఫలితంగా ఎన్‌టిఆర్ తెలుగు గంగా ప్రాజెక్ట్‌లో భాగంగా డక్కిలి మండలం అల్తురుపాడు గ్రామం సమీపంలో నిర్మాణంలో ఉన్న బ్యాలెన్సి ంగ్ రిజర్వాయర్‌కు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. మిగిలిన పనుల పూర్తి కోసం రూ. 679.20 కోట్ల పరిపాలన అనుమతిని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అల్తురుపాడు బ్యాలెన్సి ంగ్ రిజర్వాయర్ నిర్మాణంతో పాటు 3 ఓటి స్లూయిసులు, 2 ఇన్‌లెట్లు, అవుట్‌ఫాల్ రెగ్యులేటర్ పనులు ఈ అంచనాలో భాగంగా ఉంటాయి. ఇప్పటికే స్టేజ్1 పనులు పూర్తికాగా, స్టేజ్2 పనులకు గతంలో ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే వ్యయభారం పెరగడంతో సవరణ అంచనాలను అధికారులు సమర్పించగా, ప్రభుత్వం వాటిని పరిశీలించి తాజా అనుమతులు మంజూరు చేసింది. చీఫ్ ఇంజనీర్ ప్రతిపాదించిన రూ. 722.80 కోట్ల సవరణ అంచనాపై పరిశీలన జరిపిన ప్రభుత్వం, ప్రస్తుతానికి రూ. 679.20 కోట్లను ఆమోదించింది. పనుల్లో చూపిన అంచనాలు, రేట్లు సరిగ్గా ఉండాలని, డిజైన్లు సంబంధిత అధికారుల ఆమోదం పొందాలని స్పష్టం చేసింది. ఇసుక ధరలు, రవాణా ఖర్చులు తాజా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్ణయించాలని సూచించింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వ్యయం ప్రధాన, మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు ఖాతా కింద నమోదు చేయనుంది. ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎన్‌టిఆర్ తెలుగు గంగా ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఫైనాన్స్ శాఖ అనుమతితో ఈ ఉత్తర్వులు జారీ చేయబడినట్లు అధికారులు తెలిపారు.

## చిరుధాన్యాల ఆహారం ద్వారానే ఆరోగ్యం : సిడిపిఓ

బాలాయపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: చిరుధాన్యాల ఆహారం ద్వారానే అందరూ ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ శంషాద్ బేగం తెలిపారు. మండలంలోని వెంగమాంబపురం అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం పై సిడిపిఓ అంగన్వాడి కార్యకర్తలకు, బాలింతలు, గర్భవతులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలని, తద్వారా మంచి ఆరోగ్యం అందుతుందని సిడిపిఓ అన్నారు. పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం ఇవ్వాలని, భవిష్యత్ తరాలకు కూడా నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. సెల్‌ఫోన్ చూపిస్తూ చిన్నారులుకు ఆహారం తినిపించవద్దని దీంతో మానసిక సమస్యలు ప్రమాదం పొంచి ఉందని ఆమె తెలిపారు. జంక్ ఫుడ్ వద్దన్నారు. ఈ నెల 23 వరకు పోషణ్ పక్వాడ, చిరుధాన్యాలపై అవగాహనా కల్పిస్తున్నా మన్నారు. రాగి, జొన్న, ఇతర మిల్లెట్ లను ప్రదర్శించారు. రక్తహీనత లేని సమాజం కోసం చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. బహిరంగ ఆటలు, శారీరక వ్యాయామాలు, యోగాను ప్రోత్సహించాలని కోరారు. మూడు సంవత్సరాలలోపు వయసులో మెదడు 80 శాతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో సూపెర్వైజర్ శేషమ్మ, అంగన్వాడి కార్యకర్తలు బి.వరలక్ష్మి, ఏ.సునీత, బి.సౌభాగ్యం, లక్ష్మీకాంతం, హెచ్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.















వార్త 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజల పక్షాన అక్షర సమరం చేస్తున్న వార్త తెలుగు జాతీయ దిన పత్రిక
మరింతగా పురోభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ...
వార్త కు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
కె.మస్తానమ్మ సర్వేయర్ తిరుమూరు సచివాలయం
సి.హెచ్.వెంకటకృష్ణ సర్వేయర్ వాకాడు సచివాలయం-1
ఎం.సురేష్ సర్వేయర్ దుగ్గరాజుపట్నం సచివాలయం
డి.ఎల్.శ్రావణ్ కుమార్ సర్వేయర్ వాకాడు సచివాలయం-2
కె.పవన్ కుమార్ సర్వేయర్ జమీన్ కొత్తపాలెం సచివాలయం
జి.ప్రశాంత్ కుమార్ సర్వేయర్ - కల్లూరు సచివాలయం, తిరుపతి జిల్లా.







## ఎన్‌సిసి శిక్షణలో కొత్త దిశ

### -తిరుపతిలో ఏఎన్‌ఓఎస్ సదస్సు ఘనంగా



**తిరుపతి విద్య, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** తిరుపతి గ్రూప్ ఎన్‌సిసి ఆధ్వర్యంలో ఎన్‌సిసి నగర్‌లో ఏఎన్‌ఓఎస్ సదస్సు ఘనంగా నిర్వహించారు. వివిధ విద్యాసంస్థలకు చెందిన ఎన్‌సిసి అనుబంధ అధికారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.సదస్సులో నమోదు విధానాలు, శిక్షణా సిలబస్‌లో మార్పులు, శిబిరాల నిర్వహణ, సర్టిఫికెట్ పరీక్షల నిర్వహణ వంటి కీలక అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి. ఎన్‌సిసి కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మార్గదర్శకాలను అధికారులు వివరించారు.వివిధ అంశాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లభించింది.ఈ సదస్సులో 100 మందికి పైగా అనుబంధ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారతీయ జ్ఞాన వైభవంపై అవగాహన

### -ఎస్‌జిఎస్ కళాశాలలో ఘనంగాఉపన్యాసం



తిరుపతి విద్య, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో భారతీయ జ్ఞాన వ్యవస్థ యొక్క సమృద్ధమైన వారసత్వాన్ని అన్వేషించడం అనే అంశంపై అతిథి ఉపన్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సాంస్కృతిక ఆచారాలు, సంప్రదాయాలు మన జీవన విధానంలో అంతర్భాగమని, విద్యార్థులు వాటి ప్రాముఖ్యతను అర్థం చేసుకుని ఆచరణలో పెట్టాలని సూచించారు.అతిథి ఉపన్యాసకులు డాక్టర్ బిర్రు అశోక్ తన ప్రసంగంలో భారతీయ జీవన విధానంలో జ్ఞాన వ్యవస్థ యొక్క మూలాలను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కత్తి భాస్కరన్, డాక్టర్ ఎస్. వసంతకుమారి, ప్రదా రెడ్డి, ప్రియ సింగ్, డాక్టర్ వి. మని, డాక్టర్ ఎస్. గంగాభవాని, డాక్టర్ ఎన్. వినోద్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సి.బి.యస్.ఈ ఫలితాల్లో మెరిసిన ప్రతిభ



**తిరుపతి విద్య, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** స్థానిక సి. రామాపురంలోని వెరిటాస్ పాఠశాల విద్యార్థులు సి.బి.యస్.ఈ-2026 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. దీంతో పాఠశాల మరోసారి తన ప్రతిభను చాటుకుంది.ఈ ఫలితాల్లో కె. హితేష్ రెడ్డి 500లో 485 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. బి.యం. సాయి చందన్ 479 మార్కులు, టి. తమిళ్ 478 మార్కులు, కుర్షిద్ ఆలం 477 మార్కులు, వి. మాధవ్ 474 మార్కులతో మెరుగైన ప్రతిభ కనబరిచారు.ఇక మొత్తం 138 మంది విద్యార్థులు విశిష్ట శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. బి. శేషారెడ్డి, డైరెక్టర్ బి. శ్రీకర్ రెడ్డి అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సి.జి.హెచ్ ఖాన్, ప్రిన్సిపాల్ డా. పి.ఆర్.యస్ చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ యస్. నాగార్జున, అకడమిక్ కోఆర్డినేటర్ రాధికతో పాటు ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

## ఇంటర్ పరీక్షల్లో శ్రీధర్ అకాడమీ ప్రభంజనం



తిరుపతి విద్య, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: ఎ.ఐ.ఆర్ బైపాస్ రోడ్‌లోని శ్రీధర్ అకాడమీ విద్యార్థులు జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటుకున్నారు. ఈ విషయాన్ని అకాడమీ చైర్మన్ శ్రీ మద్దినేని శ్రీధర్ తెలిపారు.జూనియర్ ఇంటర్ ఫలితాల్లో వి. హేమస్వరూప్ 470లో 466 మార్కులు సాధించగా, పి. వినీత్ సాయి అఖిల్ కూడా 466 మార్కులు సాధించారు. కే. నారాయణ 464, ఆర్. శ్రవణ్ 463, ఎ. జశ్వంత్ రెడ్డి 462, ఎ. తేజశ్రీ 461 మార్కులు సాధించారు. అలాగే ఎం. కిమ్యశ్రీ, ఎం. చరిత, జి. విగ్నేశ్వర్ రెడ్డి, కే. అవినాష్, ఎన్. హేమలత, పి. తన్వి, ఎన్. మిధున్ రెడ్డి తలా 460 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. మొత్తం 50 మంది విద్యార్థులు 450 మార్కులకు పైగా సాధించడం విశేషం.సీనియర్ ఇంటర్ ఫలితాల్లో సి. ఉమా మహేశ్వర్ 1000లో 991 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. పి. వాసవి 987, కే. నిత్యశ్రీ కళ్యాణి 986, వి. శ్రీకర్ రెడ్డి 986 మార్కులు సాధించారు. ఎ. లీనశ్రీ, పి. యశ్విత, కే. మోక్షగ్నగౌడ్, వి. దీపక్ తలా 982 మార్కులు సాధించగా, ఎస్. వెంకట సుదీప్ 980 మార్కులు సాధించారు. మొత్తం 45 మంది విద్యార్థులు 970 మార్కులకు పైగా సాధించడం గమనార్హం.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చైర్మన్ మద్దినేని శ్రీధర్ అభినందించారు. సంస్థ పాటిస్తున్న అత్యుత్తమ విద్యా ప్రమాణాలు, అధ్యాపకుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో న్యూ గ్రావిటి విద్యాసంస్థ విజయభేరి

**తిరుపతి విద్య, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ 2026 వార్షిక ఫలితాల్లో తిరుపతిలోని న్యూ గ్రావిటి విద్యాసంస్థ విశిష్ట ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా విద్యాసంస్థ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మురళి మాట్లాడుతూ, స్థాపన చేసిన తొలి సంవత్సరంలోనే విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి సంస్థకు మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందన కార్యక్రమం కూడా నిర్వహించినట్లు చెప్పారు.మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో పి. నందిని, కె. విద్యాసాగర్ 470లో 463 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. పి. వేంకట సాయి కుమార్, కల్పన 453 మార్కులు, వి. ఖైరున్ 452 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా చైర్మన్ మురళి, డైరెక్టర్ అంబరీష్, ప్రిన్సిపాల్ సురేష్, ఏజీఎం నరసింహులతో పాటు అధ్యాపక బృందం, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.





## సంస్కృత విద్యార్థులకు ప్రోత్సాహం

**తిరుపతి విద్య, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఆచార్య (పీజీ)





స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వామి శివానంద స్మారక స్కాలర్‌షిప్‌లు నగదు బహుమతుల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. వాగ్వర్ధినీ పరిషత్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలోని కౌన్సిల్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ స్కాలర్‌షిప్‌లను రిషికేశ్, హరిద్వార్‌కు చెందిన డివైన్ లైఫ్ సొసైటీ ఏర్పాటు చేసింది. ఇందుకోసం విశ్వవిద్యాలయానికి రూ.10.70 లక్షల కార్పస్ నిధులను అందజేసింది."స్వామి శివానంద" స్మారకంగా ఈ ఉపకార వేతనాలు ప్రదానం చేస్తున్నారు.ఆచార్య మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులలో సాహిత్యం, వ్యాకరణం, ధర్మశాస్త్రం, అద్వైత వేదాంతం, విశిష్టాద్వైత వేదాంతం, ద్వైత వేదాంతం, న్యాయ విభాగం, పురాణ ఇతిహాసం, మీమాంస, వేదభాష్యాలు వంటి పది విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచిన వారికి ఒక్కొక్కరికి రూ.5,000 నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృత సాహిత్యం యొక్క ప్రధాన లక్ష్యం సామాజిక శ్రేయస్సే నని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాగ్వర్ధినీ పరిషత్ కోఆర్డి నేటర్ ప్రొఫెసర్ భరత్ భూషణ్ రథ్ సమన్వయం చేయగా, ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ బాగ్ స్వాగతం పలికారు. డాక్టర్ ఉదయాన హెగ్డే వందన సమర్పణ చేశారు. స్కూల్ ఆఫ్ సాహిత్యం అండ్ సంస్కృతి డీన్ ప్రొఫెసర్ సి. రంగనాథన్, సాహిత్యం విభాగ అధిపతి ప్రొఫెసర్ కె. రాజగోపాలన్ పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో దినేశ్‌కుమార్



తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం మాజీ సిఎస్,కల్తీనెయ్యి బాగోతంపై విచారణ కమిటీ చైర్మన్ దినేశ్‌కుమార్ దర్శనం చేసుకున్నారు. కుటుంబంతో కలసి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రీ సర్వే



**చంద్రగిరి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే చక్కగా ఉపయోగపడుతుందని తహశీల్దార్ దుద్దెల అమరేశ్వరి అన్నారు. శానంబట్లలో రైతులకు రీ సర్వేపై అవగాహన కల్పించడానికి రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ భూములకు సంబంధించిన పొరబాట్లను సరిచేసుకోవడం, సరైన హద్దులు ఏర్పరుచుకోవడానికి, పొరుగు రైతులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకోవడానికి, అనేక భూ సమస్యలను పరిష్కరించుకోవడంలో రీ సర్వే ఉపయోగపడుతుందని అన్నారు. రైతులు మీ భూముల పత్రాలను సరిచూసుకుని రీ సర్వే అధికారులకు చూపించాలని అన్నారు. రీ సర్వే వలన ప్రయోజనాలను వివరించారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న తహశీల్దార్‌కు టిడిపి మండల ఉపాధ్యక్షుడు శానంబట్ల తులసిరెడ్డి సాదర స్వాగతం పలికి, దుశ్శాలువ, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సురేష్‌బాబు, సెక్రటరీ హరిత, విఆర్ఓ శివకుమార్, విలేజ్ సర్వేయర్ మహేష్, విఆర్ఏ మధు, బిజెపి నాయకుడు కె.వెంకటముని, టిడిపి నాయకుడు ధర్మయ్యగారి దేవేంద్ర రెడ్డి, రైతు నరశింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి, తనయుల 11 ఏళ్ళపాలన అవినీతిమయం

### -టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల



**చంద్రగిరి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి తనయుల 11 ఏళ్ళ పాలన దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రం అవినీతిమయమైనట్లు టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల దుయ్యబట్టారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం టిడిపి మండల అధ్యక్షుడు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వైసిపి చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేసిన విమర్శలకు తిప్పికొట్టారు. ఈ సందర్భంగా ఏజి పల్లి బాల, మార్కెట్‌యార్డు చైర్మన్ గౌస్‌భాషా, టిడిపి పట్టణ అధ్యక్షుడు సక్కూరి ధనంజయ రెడ్డి మాట్లాడుతూ తండ్రి తనయుల పాలనలో ఐఏఎస్ ఆఫీసర్లు, ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడి జైలుకు వెళ్ళారంటూ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి వీరంగారి రమేష్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, సింగిల్‌విండో చైర్మన్ రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, రైతు నాయకుడు కన్నయ్య నాయుడు, గోపి, యల్లప్ప, పిచ్చినాయుడు పల్లి హరి పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడికి ఛలో..ఛలో..!



**చంద్రగిరి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మన సంకల్పం విద్యా ప్రగతి అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలకు ఛలో ఛలో కార్యక్రమం నిర్వహించాలని ఎంఈఓ శ్రీవరం లలితకుమారి, ఎంఈఓ 2 భాస్కర్‌బాబు అన్నారు. స్థానిక రాములవారి గుడి వీధిలోని ఎంపిపి స్కూల్లో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థుల పేరెంట్స్‌కు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులను చైతన్య పరిచి ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని టీచర్స్‌కు, పేరెంట్స్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు చెంచులక్ష్మి, లక్ష్మీదేవి, నిర్మల, సిఆర్‌పి గౌరీ, పేరెంట్స్ పాల్గొన్నారు.

## ఆర్‌సి పురంలో సీజ్ చేసిన వాహనాల వేలం



రామచంద్రాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: అక్రమంగా నాటు సారా తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన వాహనాలకు శుక్రవారం రామచంద్రాపురం పోలీస్ స్టేషన్‌లో వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరిండెంట్ వాసుదేవ మాట్లాడుతూ 2021 కరోనా సమయంలో అక్రమంగా నాటు సారాను తరలిస్తూ పట్టుబడిన వాహనాలు పోలీస్ స్టేషన్‌లో శిథిలావస్థకు చేరుకుంటు న్నట్లు తెలిపారు. ఎస్ఐ భక్తవత్సలం చొరవతో 43 వాహనాలకు వేలం నిర్వహించడానికి అన్ని రికార్డులను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందులో 27 వాహనాలు వేలం పాట ద్వారా అమ్ముడుపోయాయినట్లు తెలిపారు. వేలం ద్వారా జిఎస్టీతో కలసి రూ.7,39,150/-లు ఖజానాకు జమ చేస్తున్నట్లు తెలిపారు. అమ్ముడుపోని వాహనాలకు త్వరలోనే తిరిగి వేలం పాట నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌ప్రసాద్, పోలీసు సిబ్బంది

## లోకేష్‌ను విమర్శిస్తే స్థాయి నీదికాదు



రామచంద్రాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్‌ను విమర్శించే స్థాయి వైసిపి చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి లేదని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి అన్నారు. శుక్రవారం రామచంద్రాపురం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంఎల్‌ఏ పులివర్తి నాని, మంత్రి లోకేష్ సహకారంతో 22 నెలల్లోనే నియోజకవర్గాన్ని రూ.900 కోట్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మద్యం కేసులో నిందితుడైన చెవిరెడ్డి కుటుంబం ఎంఎల్‌ఏ నాని, మంత్రి లోకేష్‌ను నిరాధారమైన ఆరోపణలతో విమర్శించడం ఏంటని నిలదీశారు. ఎంఎల్‌ఏ ఎదుగుదలను ఓర్వలేక తప్పుడు విమర్శలకు పాల్పడుతున్నట్లు దుయ్యబట్టారు. ఎంఎల్‌ఏపై తప్పుడు ఆరోపణలకు పాల్పడితే టిడిపి కార్యకర్తలు సహించబోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి, మాజీ ఎంపిపి తానికొండ కేశవులు నాయుడు, టిడిపి నాయకులు కొట్టే నరశింహారెడ్డి, లెక్కల సురేంద్ర నాయుడు, లెక్కల మహేష్ నాయుడు, ముచ్చేలి ఢిల్లీనాథ్ రెడ్డి, సుగుణమ్మ, విజయ్‌కుమార్ రెడ్డి, దేవరాజులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూకు రూ.226.38 కోట్లు మంజూరు



తిరుపతి విద్య,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: గత రెండేళ్లుగా వేతనాల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విశ్వవిద్యాలయ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరటనిచ్చే పరిణామం చోటుచేసుకుంది. ఉన్నత విద్య మండలి వేతనాల చెల్లింపుల కోసం సమగ్ర బడ్జెట్ విడుదల ఉత్తర్వులను శుక్రవారం జారీ చేసింది.ఈ ఉత్తర్వుల ప్రకారం 2026 ఏప్రిల్ నుంచి 2027 ఏప్రిల్ వరకు నాలుగు త్రైమాసికాలకు సంబంధించి ఎస్వీయూకు రూ.226.38 కోట్లు మంజూరు చేయడంతో పాటు పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చారు. దీంతో ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు అందే పరిస్థితి ఏర్పడుతుందనే ఆశ ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. అయితే ఈ నెల 18వ తేదీ దాటినా వేతనాలు అందకపోవడం ఉద్యోగులను ఆందోళనకు గురి చేసింది. తాజాగా నిధులు విడుదల కావడంతో వచ్చే వారంలో ఈ నెల జీతాలు జమ కానున్నట్లు సమాచారం.బడ్జెట్ మంజూరుకు ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు తిమ్మప్ప, సుబ్రహ్మణ్యం సహ సభ్యులు చేసిన నిరంతర కృషి కీలకంగా నిలిచిందని వర్సిటీ వర్గాలు పేర్కొన్నాయి.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



**తిరుపతి విద్య, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా నాలుగవ రోజు శుక్రవారం శ్రీ చైతన్య పాఠశాల, గోవిందరాజస్వామి మాడ వీధిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి నర్రెడ్డి కిరణ్ కుమార్ పాల్గొని అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణ చర్యలపై విపులంగా వివరించారు. ఇంటిలో, పాఠశాలలో, ప్రజాస్థలాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంత ముఖ్యమో ఆయన తెలిపారు. గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ పరికరాలు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణపై కరపత్రాలను పంపిణీ చేసి విద్యార్థుల్లో అవగాహన పెంపొందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ఏ.జీ.ఎం జి. సురేష్, ప్రిన్సిపాల్ సురేష్ , ఉపాధ్యాయులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు...మెడికల్ కిట్లు

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్త:**ఎండల దృష్ట్యా రోడ్డుపై విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులకు అత్యవసర సేవల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ లంకెల సుబ్బ రాయుడు వెల్లడించారు. డ్యూటీలో ఉన్న సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రాధాన్య మిస్తున్నామన్నారు. తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి మెడికల్ కిట్లను జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అందజేశారు. ట్రాఫిక్ సిబ్బంది ఎండలు, కాలుష్యం, దీర్ఘకాలిక విధుల్లో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని, వారి ఆరోగ్యం పరిరక్షణ పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ మెడికల్ కిట్లు అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స అందించేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

# తిరుపతి డివిజన్

## అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయాలి: కళావతి





**తిరుపతి హెల్త్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** తమ కుటుంబానికి వారసత్వ ఆర్థిక సంక్రమించిన భూమిని నకిలీ పత్రాలతో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ లను వెంటనే రద్దుచేసి తమ భూమిని స్వాధీన పరిచేలా చర్యలు తీసుకోవాలని తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంట గ్రామానికి చెందిన ఎన్.కళావతి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా తమ స్వాధీన అనుభవంలో ఉన్న భూమిని తోబుట్టువులందరము కలిసి వాటాలుగా విభజన చేసుకున్నామన్నారు. అయితే తుమ్మలగుంట గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు తంబిరెడ్డి అనుచరులైన రాజారెడ్డి, వెంకటేష్, తంబిరెడ్డి వద్ద పనిచేస్తున్న గురు స్వామి ద్వారా నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి, అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. న్యాయస్థానంకు కూడా పంచాయతీ కార్యదర్శి తమ భూమికి సంబంధించి ధ్రువీకరించినట్లుగా తప్పుడు నివేదికను అందించారన్నారు. పంచాయతీ కార్యాలయంలో విచారిస్తే అటువంటి ధృవపత్రం జారీ చేయలేదని తెలిసిందన్నారు. తమ వారసత్వ హక్కుగా వచ్చే భూమిపై ఇంతటి ఘరానా మోసానికి కుట్ర చేసి తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసుకున్న తంబిరెడ్డి, రాజారెడ్డి, వెంకటేష్, గౌరమ్మ, గురుస్వామిలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ తమ భూమిని తమకు స్వాధీన పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కళావతి కుటుంబ సభ్యులు రాజ్ కుమార్ రెడ్డి, వాణి, నాగరాజా పాల్గొన్నారు.

## వీడియో లారింగోస్కోపీ, బ్రాంకోస్కోపీ శిక్షణా కార్యక్రమం



**తిరుపతి హెల్త్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ నందు మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల నందు శుక్రవారం వీడియో లారింగోస్కోపీ, బ్రాంకోస్కోపీ శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మెడిసిన్ విభాగం నందు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని, విద్యార్థులు ఇలాంటి శిక్షణల ద్వారా వైద్య రంగంలో మెలకువలు నేర్చుకోవాలని కోరారు. మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ (సీనియర్ గ్రేడ్) డాక్టర్ అల్లాడి మోహన్ మాట్లాడుతూ వీడియో లారింగోస్కోపీ మరియు బ్రాంకోస్కోపీ శిక్షణా కార్యక్రమం మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారి నిర్వహించబడుతోంది అని తెలిపారు. ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ, ఐ.సి.యు నందు రోగులకు క్లిష్టమైన ఊపిరితిత్తులు సమస్యలకు వైద్యం అందించుటకు వీడియో లారింగోస్కోపీ, బ్రాంకోస్కోపీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని డాక్టర్ హరికృష్ణ తెలియజేసారు. ఈ కార్యక్రమంను స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్‌వి కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భార్గవ్, డాక్టర్ రమ, డాక్టర్ శ్రీరమ్య, డాక్టర్ మధు, మెడిసిన్ విభాగపు వైద్యులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ ఎంబీబీఎస్ విద్యార్థులకు ఊరట

### - నల్గున్నర సంవత్సరాలకే ఫీజులు
### - స్విమ్స్ ఎగ్జిక్యూటివ్ బాడీకి ప్రతిపాదనలు

***తిరుపతి హెల్త్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*** స్విమ్స్ శ్రీ పద్మావతీ మహిళా మెడికల్ కాలేజీలో 2021 - 22 బ్యాచ్ ఎంబీబీఎస్ కోర్సుకు ట్యూషన్ ఫీజులను ఐదు సంవత్సరాలకు కాకుండా నలుగున్నర సంవత్సరాలకే వసూలు చేయాలని నిర్ణయించారు. 2021-22 బ్యాచ్‌కు చెందిన ఎన్ఆర్ఐ ఎంబీబీఎస్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇటీవల టిటిడి ఈవోను కలిసి తమ కోర్సు వ్యవధి నలగున్నర సంవత్సరాలు మాత్రమే కావడంతో అదే మేరకు ఫీజులు వసూలు చేయాలని టిటిడి ఈవోఎం.రవిచంద్రకు విజ్ఞప్తి చేశారు. స్విమ్స్ శ్రీ పద్మావతీ మహిళా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ కోర్సుకు ట్యూషన్ ఫీజులను 5 సంవత్సరాలకు వసూలు చేస్తున్నట్లు వారు వినతి పత్రం సమర్పించారు. ఈ అంశాన్ని పరిశీలించిన టిటిడి ఈవో, నేషనల్ మెడికల్ కమిషన్ 07.04.2026న జారీ చేసిన నిబంధనలను పరిశీలించి, ఎన్ఆర్ఐ ఎంబీబీఎస్ కోర్సుకు ఫీజులు నాలుగున్నర సంవత్సరాలకే వసూలు చేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని అమలు చేసేందుకు స్విమ్స్ ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశంలో చర్చించి, తగిన ఆమోదం (రాటిఫికేషన్) పొందేందుకు చర్యలు తీసుకోనున్నారు. ప్రస్తుతం 2021 - 22 బ్యాచ్ విద్యార్థులు చివరి సంవత్సరంలో ఉండటంతో, వారికి 5 సంవత్సరాలకంటే నాలుగున్నర సంవత్సరాలకే ఫీజులు వర్తింపజేయాలని నిర్ణయించారు. ఇదే విధానం ఇకపై వచ్చే తదుపరి బ్యాచ్‌లకు కూడా అమలు కానుంది.

## ఎస్‌వి వైద్య కళాశాల, రుయా ఆస్పత్రిలో...

### అరుదైన శస్త్రచికిత్స



**తిరుపతి హెల్త్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** తిరుపతి ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా తాడేపల్లిగూడెంకి చెందిన సుమారు వయస్సు 45 సంవత్సరాల సుబ్బారావు అనే వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా కడుపునొప్పి, కడుపులో గడ్డ మరియు రక్తహీనతతో బాధపడుతూ రాష్ట్రంలో అనేక ఆస్పత్రులు తిరిగినా వైద్యులు పరిస్థితి క్లిష్టంగా ఉందని, ఆపరేషన్ చేయడానికి వీలుపడదని తెలుపగా, చివరికి రుయా ఆస్పత్రికి వచ్చారు. రుయా ఆస్పత్రిలో జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ సి. శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అతన్ని అడ్మిట్ చేసుకొని రక్త పరీక్షలు నిర్వహించి, కడుపులో ప్లీహం (అంటే స్ప్లీన్) అనే అవయవం చాలా పెద్దదిగా అయిందని, అందువలన రక్తహీనత వచ్చిందని గుర్తించారు. ఆస్పత్రిలో చేరే సమయంలో అతనికి రక్తంలో హెచ్‌బి 4.5జి/డిఎల్ ఉందని, ప్లేట్లెట్లు 9,000 సెల్స్/ఎంఎం3 మాత్రమే ఉన్నాయని తేలింది. అందుకోసం అనేక ప్యాకెట్లు రక్తం మరియు ప్లేట్లెట్లు ఎక్కించినా, అది 5.5జి/డిఎల్ మాత్రమే అయ్యింది. చివరికి ఆపరేషన్ చేసి ప్లీహం తీసేయాలని నిర్ణయించారు. అతి క్లిష్టమైన ఆపరేషన్ చేసి కడుపులో నుంచి 10కెజీల ప్లీహాన్ని తొలగించారు. ఇప్పుడు రోగి ఆరోగ్యంగా, చాలా సంతోషంగా, ఉన్నానని ఈ సందర్భంగా వైద్యం అందించిన వైద్యులకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, వైద్య శాఖకు, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి వైద్యము ఆరోగ్య శాఖలో, ప్రభుత్వ ఆసుపత్రిలో చేసుకున్నట్లయితే, డాక్టర్ల పర్యవేక్షణ నర్సింగు మరియు పారామెడికల్ సిబ్బంది, సేవలు ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. ఈ ఆపరేషన్లో పాల్గొన్న జనరల్ సర్జరీ విభాగంలోని ప్రొఫెసర్ డాక్టర్ సి శ్రీకాంత్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే కిరణ్మయి, డాక్టర్ జి కవిత (అసిస్టెంట్ ప్రొఫెసర్), అనస్తీషియా విభాగంలోని ప్రొఫెసర్ డాక్టర్ టి పద్మ, అసోసియేట్ డాక్టర్ బి విజయభాస్కర్, డాక్టర్ సి వెంకటరమణయ్య (అసిస్టెంట్ ప్రొఫెసర్)లను రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి మనోహర్, సిఎస్ఆర్ఎంఒ అభినందించారు. ఈ ఆపరేషన్ చేయడానికి సహకరించిన అన్ని విభాగాలకు, బ్లడ్ బ్యాంక్ బృందానికి రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ బి మనోహర్, మరియు డాక్టర్ సి శ్రీకాంత్ రెడ్డి, ఆపరేషన్ చేసిన బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు

### -లోకేష్ విమర్శించే స్థాయి మోహిత్‌కు లేదు

**యర్రావారి పాలెం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై, మంత్రి నారా లోకేష్ పై చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి విమర్శలు చేయడం తగదని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ అన్నాసముద్రం మధు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, కార్మికులు అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. యువగలం పాదయాత్ర చేపట్టి మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు శ్రమిస్తున్నారని అన్నారు. అవినీతి, భూముల గురించి మాట్లాడే అర్హత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి లేదన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 2002వ సంవత్సరంలో జెడ్పీటీసీ గా ఉన్నప్పుడు మంత్రులను పంపి కొనుగోలు చేయాలని చూశారని అనడం ఆస్యాస్పదంగా వుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, కార్మికులు అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. యువగలం పాదయాత్ర చేపట్టి మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు శ్రమిస్తున్నారని అన్నారు. అవినీతి, భూముల గురించి మాట్లాడే అర్హత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి లేదన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 2002వ సంవత్సరంలో జెడ్పీటీసీ గా ఉన్నప్పుడు మంత్రులను పంపి కొనుగోలు చేయాలని చూశారని అనడం ఆశ్యస్పదంగా వుందన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఓటర్లకు గాలాలు వేసేందుకు చీరలు పంచారే తప్ప మరేది లేదని అన్నారు. నారా లోకేష్ తో పోల్చుకునే స్థాయి మోహిత్ రెడ్డిది కాదని అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పై ఉన్న సానుభూతితో గెలుపొందారే తప్ప ప్రజల మన్ననలు పొంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దేశి రెడ్డి రఘునాథ, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, సింగల్ విండో చైర్మెన్ సిరివేలు రఘునాథ, టీడీపీ నాయకులు విశ్వనాథ రెడ్డి, నిరంజన్, బాలకృష్ణమ నాయుడు, మల్లూరు దేవి, మహిళా అధ్యక్షురాలు కుంభకు లక్ష్మీ, రెడ్డెప్ప, తలకోన ఆలయ కమిటీ చైర్మెన్ సోమనాథ రెడ్డి, వెంకట శివరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## వైద్య ఖర్చుల కోసం టిటిడి ఉద్యోగులు అప్పులు



**తిరుమల,ఏప్రిల్ 17(ప్రభాతవార్తప్రతినిధి:** పలు రకాల అనారోగ్యబారిన పడిన ఉద్యోగులు అప్పులు పాలయ్యారని, వారికి మంజూరుచేయాల్సిన వైద్యఖర్చుల బిల్లులు వెంటనే విడుదల చేయాలని టిటిడి ఉద్యోగసంఘాల నేతలు డిమాండ్.ఇప్పటికే ఎందరో ఉద్యోగులు వైద్యబిల్లుల కోసం లక్షలాది రూపాయలు అప్పులుచేసుకుని ఆరోగ్యంకాపాడుకున్నారని నాయకులు తెలిపారు. 2022 లో మొదలు పెట్టిన టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ కు మొదటగా టిటిడి యాజమాన్యం 25 కోట్ల రూపాయలు కార్పస్ ఫండ్ గా విడుదల చేసింది. తరువాత కాలములో 2022 నుండి ఇప్పటి వరకు దాదాపు నాలుగు సంవత్సరాలుగా ఎటువంటి కార్పస్ ఫండ్ ను ఇవ్వలేదని ఉద్యోగులు ఆవేదన. సంవత్సరానికి 10 కోట్ల రూపాయలు చొప్పున గడిచిన నాలుగు సంవత్సరాలకు గాను 40 కోట్లు రూపాయలు, రాబోయే రోజులలో కూడా సంవత్సరానికి 10 కోట్ల రూపాయలను కార్పస్ ఫండ్ లో జమ చేయాలని ఉద్యోగనేతలు కోరారు. టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ లో 3 లక్షలు సీలింగ్ లిమిట్ దాటి పెండింగ్ లో ఉన్న 504 టిటిడి ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్ లు మొత్తం 13 కోట్ల రూపాయలను ఒన్ టైమ్ సెటిల్మెంట్ కింద తక్షణమే చెల్లించి, వైద్య సేవలు కోసం అప్పులపాలైన టిటిడి ఉద్యోగులను, పెన్షనర్లను ఆదుకోవాలని టిటిడి ఉద్యోగుల సంక్షేమసంఘం అధ్యక్షుడు చీర్ల కిరణ్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల హెల్త్ స్కీమ్ లో 3 లక్షలు సీలింగ్ లిమిట్ దాటిన తర్వాత ఖర్చు అయ్యే వైద్యం బిల్ లో 70 శాతయాజమాన్యం ,30 శాతం ఉద్యోగుల నుండి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని గురువారం ఉద్యోగసంఘాలు కలసి చర్చించడం జరిగిందన్నారు. టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ నుండి టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్విమ్స్ ఆస్పత్రి, టిటిడి వైద్యశాలలు బర్డ్ హాస్పిటల్, ఆయుర్వేదిక్ హాస్పిటల్ మొదలైన వాటిని తొలగించి, అందులో ఇన్ పేషెంట్ ,ఔట్ పేషెంట్ సదుపాయాలను పూర్తిగా ఉచితం చేయాలని డిమాండ్ చేశారు. టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్లో తిరుపతిలో స్థానికంగా ఉన్న కార్పొరేట్ ఆస్పత్రులు అమర, ఆస్టర్ నారాయణాద్రి,సంకల్ప ఆస్పత్రుల్లో ఔట్ పేషెంట్ సేవలను ఉచితంగా అందించాలని కోరారు. టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ నందు మహిళా ఉద్యోగినులకు ప్రత్యేకమైనటువంటి వైద్య సదుపాయం కల్పించాలని , హెల్త్ స్కీమ్ కోసం ఇప్పటికే టిటిడి ఉద్యోగులు 400నుండి 600 రూపాయలు ,పెన్షనర్లు 800 రూపాయలు చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ చెల్లింపులను డబుల్ చేయమనడం సమంజసం కాదని, ఎటి పరిస్థితులలో టిటిడి ఉద్యోగులు కాని పెన్షనర్లు కాని ఈ నిర్ణయాని అంగీకరించబోమని తెలియజేశారు. టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ పై టిటిడి పరిపాలన భవనంలోని సమావేశపు హాల్లో చర్చించారు.

## రూ.20 కోట్ల విలువైన గంజాయి ధ్వంసం

-మాదకద్రవ్యాల వినియోగంలేని నగరంగా తీర్చిదిద్దుతాం
-జిల్లా కలెక్టర్,ఎస్పీల ఉద్ఘాటన



తిరుపతి,ఏప్రిల్ 17(ప్రభాతవార్త: జిల్లా పరిధిలో పట్టుబడిన సుమారు 20కోట్ల రూపాయలు విలువైన 4,100 కేజీల గంజాయిని కోర్టు అనుమతితో ధ్వంసం చేసినట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పేర్కొన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం చట్ట రీత్యా నేరమని ఎస్పీ హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం రేణిగుంట మండలం తూక్కివాకం వద్ద సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్లో వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ,జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సమక్షంలో చట్టపరమైన విధానాల ద్వారా నిర్వీర్యం చేశారు. తిరుపతి పట్టణం బెంగళూరు, చెన్నైకి ఒక ట్రాన్సిట్ పాయింట్గా గంజాయి రవాణాలో గుర్తించడం జరిగిందన్నారు. ఒక వైపు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మరో వైపు పిడి యాక్ట్ కింద కేసులు పెడుతూ గంజాయి వాడకాన్ని నియంత్రిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఎవరైనా గంజాయి రవాణా చేసినా, నిల్వ చేసినా, సహకరించినా లేదా వినియోగించినా వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా గంజాయి, మత్తు పదార్థాల వాడకం దుష్ప్రభావం, ఆరోగ్య సమస్యల ను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. పట్టుబడిన వారి పై పి డి యాక్ట్ కింద అరెస్ట్ చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల్లో మరింత పూర్తిగా అవగాహన కల్పించి, న్యాయ ప్రకారం గజాయిని పూర్తిగా రూపుమాపడానికి చర్యలు చేపడతామన్నారు. అదనపుఎస్పీలు రవిమనోహరచారి. డిఎస్పీలు భక్తవత్సలం, ప్రసాద్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రిలో...అత్యాధునిక వైద్య సౌకర్యాలు

- భవనంపై హెలిప్యాడ్



తిరుమల,ఏప్రిల్ 17(ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి తిరుపతిలో చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా అత్యాధునిక సౌకర్యాలతో పద్మావతి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం జరుగుతోంది. జూపార్క్ రోడ్డులో 260 కోట్ల రూపాయలతో 350 పడకల సామర్థంతో భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. పెండింగ్లో ఉన్న సివిల్, ఎలక్ట్రికల్ పనులను వేగవంతం చేయాలని టిటిడి జెఈఓ డాక్టర్ ఎ.శరత్ అధికారులకు ఆదేశాలిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం ఈ భవనాలను పరిశీలించారు. ఈ ఆస్పత్రి 7వ ఫ్లోర్ కేవలం హెలిపాడ్ కోసం ఉపయోగించనున్నారు. ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాన్ని నిర్ణయించిన గడువులోగా పూర్తిచేయాలని జెఈఓ డాక్టర్ శరత్ అధికారుల్ని ఆదేశించారు.. ఆస్పత్రి నిర్మాణ పనుల్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఆస్పత్రి ప్రతి ఫ్లోర్లో ఒక గదిని మోడల్ యూనిట్గా అభివృద్ధి చేయాలని సూచించారు . ఆ గదిలో ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఫైర్ సేఫ్టీ, మెడికల్ ఎక్విప్మెంట్ వంటి సదుపాయాలను సమగ్ర ప్రణాళికతో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి గదిలో రోగి సేవలకు అవసరమైన మెడికల్, సపోర్ట్ సదుపాయాలు నిర్దిష్ట ప్రమాణాల ప్రకారం ఏర్పాటు చేయాలని శరత్ ఆదేశించారు. అవసరమైతే ప్రముఖ ఆసుపత్రులలో అమలులో ఉన్న ఉత్తమ పద్ధతులపై నివేదికలు సేకరించి అమలు చేయాలని సూచించారు.

## వీధి కుక్కల నియంత్రణ...సంరక్షణకు అన్ని చర్యలు

-కమిషనర్ మౌర్య



తిరుపతి,ఏప్రిల్ 17(ప్రభాతవార్త: నగరంలో తిరుగాడుతున్న వీధికుక్కల నియంత్రణ, సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరంలో కుక్కలు పట్టేందుకు నూతనంగా తీసుకువచ్చిన వాహనాన్ని శుక్రవారం సాయంత్రం కమిషనర్ ప్రారంభించారు. నగరంలోని వీధింకుక్కలను పట్టేందుకు సుమారు 13లక్షల రూపాయలతో ప్రత్యేక వాహన తెప్పించామని తెలిపారు. ఈ వాహనం ద్వారా వీధి కుక్కలను సురక్షి తంగా పట్టుకుని, వాటికి స్టెరిలైజేషన్ , టీకాల కార్యక్రమాలను నిర్వహిం చేందుకు ఉపయోగిస్తామని తెలిపారు. ఈ వాహనంలో ఒక డ్రైవర్, నలుగురు సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఇ గోమతి, ఆరోగ్యఅధికారి డాక్టర్ యువ అన్వేష్, వెటర్నరీ ఆఫీసర్ గుణ శేఖర్, డి.ఇ.రమణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో అమూల్య అకాడమీ జయకేతనం



**తిరుపతి విద్య ఏప్రిల్ 17 ప్రభాత వార్త:** ఇంటర్ ఫలితాల్లో అమూల్య అకాడమీ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి జయకేతనం ఎగురవేశారు.జూనియర్ ఎంపీసీ విభాగంలో జె. నవీన్ 470లో 438 మార్కులు సాధించగా, జె. విజయేంద్ర 428, ఎస్. హర్షిత 402 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో ఎస్. రసూల్ బి 1000లో 956 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఆర్. ధరణి 954, ఎస్. గ్రీష్మ 920 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా అమూల్య అకాడమీ చైర్మన్ రెడ్డి మహేంద్ర, అకాడమిక్ డీన్ పి. లక్షీ మ్రదేవి మాట్లాడుతూ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి సంస్థకు కీర్తి తీసుకువచ్చారని తెలిపారు. సంస్థ పాటిస్తున్న విద్యా ప్రమాణాలు, అధ్యాపకుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను చైర్మన్ రెడ్డి మహేంద్ర, అకాడమిక్ డీన్ పి. లక్షీ మ్రదేవి మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## అలసత్వం వహించిన ఉద్యోగికి మెమో జారీ





**చిట్వేలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** విధుల్లో అలసత్వం వహించిన చిట్వేలి మండల ఉద్యాన శాఖ అధికారి బి.లోకేష్ ను సంజా యిషీ కోరుతూ మెమో జారీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు పాత్రికేయులకు వెల్లడించారు. గత నెల 20వ తేదీన ప్రభాత వార్తలో "అందని ద్రాక్షలా ఆ అధికారి విధు లు" అనే వార్తపై సదరు ఉద్యోగిని విచారించామని, ప్రవర్తన మార్చుకుని రైతులకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించామన్నారు. తిరిగి ఈ నెల 9న మండల సర్వసభ్య సమావేశంలో రైతులకు అందుబాటులో లేరని, మండలానికి వచ్చిన నిధులను, పరికరాలను ఉపయోగించడంలో అలసత్వం వహిస్తున్నాడని ఎంపీటీసీ నాగార్జున మరియు ఇతర ఎంపీటీసీలు రైతుల తరఫున అధికారిపై ఫిర్యాదు చేశారు. ఇట్టి కారణాలతో ఉద్యాన అధికారి లోకేష్ కు మెమో జారీ చేసి, మూడు రోజుల లోప ల సంజాయిసీ ఇవ్వాలని కోరినట్లు ఎంపీడీవో తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవకులన్న విషయాన్ని గుర్తించి విధులు నిర్వహించాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో శ్రీనివాసులు హెచ్చరించారు.

## పని చేయని ఇంటర్నెట్...భక్తుల తిప్పలు



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం సాయంత్రం 4గంటల నుంచి ఇంటర్నెట్ పని చేయక భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. రాత్రి 8గంటల వరకు కూడా నెట్ వర్క్ పని చేయలేదు. దాంతో అన్ని సేవా టిక్కెట్లు కౌంటర్లు నిర్మానుష్యంగా మారింది. రాహుకేతుదోష టిక్కెట్లు,దర్శనం,ప్రసాదాల కౌంటర్లు ఖాళీగా మారాయి.అయితే రాష్ట్ర వ్యాప్త సమస్య కాబట్టి ఆలయాధికారులు నిస్సహాయత వ్యక్తం చేసారు.అయితే కొందరుభక్తులు ఇబ్బంది పడకుండా క్యూయో స్కానర్ల ద్వారా ఆదుకున్నారు. అయితే ఇది చాలా ఆలస్యంగా పని చేయటంతో భక్తులు వీటితో కూడా ఇబ్బందులు పడ్డారు.

## మున్సిపల్ పాఠశాలలో వార్షికోత్సవం



**తొట్టంబేడు ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** కైలసగిరి కాలనీలోని మునిసిపల్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో సరస్వతి పూజ, వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు వి.హరినాథ్ ఆధ్వర్యం వహించగా, ఉపాధ్యాయులు ఆశిక, నీలావతి, దిలీప్, లీలావతి, మోహన్ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు ఆకట్టుకుని అందరినీ అలరించాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

## మదర్స క్లాసులను సద్వినియోగం చేసుకోండి



**తొట్టంబేడు ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ముస్లిం సోదరుల చిన్న పిల్లల కోసం శ్రీకాళహస్తి పట్టణంలోని ఓటేరి కాల్వ నందు ఉన్న బిలాల్ మజీద్ నందు వేసవి తరగతులను నిర్వహిస్తున్నట్టు హాఫిజ్ సయ్యద్ జాఫర్ శుక్రవారం పత్రికల వారికి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి సెలవులలో చిన్నారుల కోసం అరబిక్ తరగతులను ఉదయం నుంచి వరకు సాయంత్రం వరకు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. మద్రస చదువులు పిల్లల్లో చిన్నతనం నుంచే ధార్మికత ఆధ్యాత్మిక విద్యను అందివ్వడమే తమ ధ్యేయమన్నారు. అరబిక్ నేర్చుకోవడం వలన ఖురాన్, హదీస్ లను అసలు భాషలలో అర్థం చేసుకోవడం, అనువాదాల మీద ఆధారపడాల్సిన అవసరం లేదు అన్నారు.

## అగ్ని ప్రమాదాల అవగాహనతోనే రక్షణ సాధ్యం

వరదయ్యపాలెం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: అగ్ని ప్రమాదాల అవగాహనతోనే రక్షణ సాధ్యమని జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య ఆదేశాలు మేరకు ఫైర్ హెడ్ కానిస్టేబుల్ ఈ. శివ శ్యామల ప్రసాద్ అన్నారు. శుక్రవారం శ్రీసిటీ పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణ పై అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైర్ సేఫ్టీ వీక్ ఏప్రిల్ 14 నుంచి 20 వరకు జరుగుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అగ్ని మాపక శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమని, అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహనతోనే రక్షణ సాధ్యమన్నారు. పరిశ్రమలు,ఫ్యాక్టరీలు పరిశ్రమల్లో చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని, ఫైర్ సేఫ్టీ పరికరాలు, సిబ్బందికి శిక్షణ, రెగ్యులర్ డ్రిల్స్ తప్పనిసరి అన్నారు. ప్రాసెసింగ్ ప్లాంట్లు రసాయనాలు, యంత్రాల కారణంగా ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువ అన్నారు. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు అని తెలిపారు. సురక్షిత పాఠశాలలు పిల్లల భద్రతకు ఫైర్ డ్రిల్స్, ఎమర్జెన్సీ ఎగ్జిట్ ప్లాన్స్ అత్యవసరం అని, అవగాహనతోనే రక్షణ సాధ్యం అన్నారు. సురక్షిత ఆసుపత్రులు రోగులు, సిబ్బంది భద్రత కోసం తక్షణ స్పందన వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉండాలని సూచించారు. అగ్నిమాపక భద్రతా సమాజం ప్రభుత్వం, సంస్థలు, ప్రజలు కలిసి పనిచేస్తేనే అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యమన్నారు. సేఫ్ ఇండస్ట్రీ,సేఫ్ స్కూల్,సేఫ్ హాస్పిటల్, సేఫ్ సొసైటీ అగ్ని ప్రమాదాల నివారణకు మనం అందరం కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫైర్ హెడ్ కానిస్టేబుల్ ఈ.శివ శ్యామల ప్రసాద్, ఫైర్ కానిస్టేబుల్ టి.మహేశ్వర్ కుమార్, విశ్రాంత సర్వీస్ మేన్ రిజ్వాన్, గుత్తి త్యాగరాజు, బాపూజీ, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ కోసం దళితుడు నిరసన

-రెండు రోజులు గడువు కోరిన ఎంపీడీవో



పులిచెర్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: పులిచెర్ల మండలం రాయవారి పల్లి పంచాయతి పుచ్చలవారిపల్లెకు చెందిన మునిరత్నం పింఛన్ ను ఎంపీడీవో రాజశేఖర్ బాబు రద్దు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మునిరత్నం పింఛన్ ఎందుకు రద్దు చేశారని నిరసనకు దిగడంతో ఎంపీడీవో రాజశేఖర్ బాబు సోమవారం వరకు గడువు ఇవ్వండి పింఛన్ విషయం మాట్లాడతాం అని చెప్పడంతో మునిరత్నం అలానే ఇంటికి వెళ్లారు.

## సిద్ధంశెట్టి ఉపేంద్రకు డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి విద్య, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గణాంక విభాగంలో పరిశోధన పూర్తి చేసిన సిద్ధంశెట్టి ఉపేంద్రకు డాక్టరేట్ ప్రదానం చేశారు.ప్రొఫెసర్ యం. భూపతి నాయుడు పర్యవేక్షణలో ఉపేంద్ర "రిగ్రెషన్ నమూనాల విశ్లేషణపై గణాంక అధ్యయనం" అనే అంశంపై తన పరిశోధన సిద్ధాంతాన్ని సమర్పించారు. ఈ పరిశోధనలో గణాంక విధానాల ద్వారా నమూనాల విశ్లేషణకు సంబంధించిన పలు అంశాలను లోతుగా పరిశీలించినట్లు తెలియజేశారు.ఈ పరిశోధనను సమర్థంగా పూర్తి చేసినందుకు విశ్వవిద్యాలయం డాక్టరేట్ను ప్రదానం చేసినట్లు పరీక్షల విభాగాధిపతి డాక్టర్ బి. రాజమాణిక్యం వెల్లడించారు.

## శ్రీకాళహస్తి ఇంటర్ఫస్ట్ అఫ్ష



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో ఇంటర్ పరీక్షా ఫలితాల్లో శ్రీకాళహస్తికి ఫస్ట్ వచ్చిన అఫ్ష ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుని తనయ. ప్రాథమిక విద్యను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఆయన, తరువాత ద స్కూల్లో చేర్చారు. పదవ తరగతి వరకు అక్కడ చదివిన అఫ్ష తరువాత ఎంజిఎం పాఠశాలలో చేరింది. అక్కడ చదువుతూ పదవ తరగతిలో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థి, ఎంజిఎంలో ఇంటర్ఫస్ట్ ఇయర్ చేర్చారు. అక్కడ మేనేజ్మెంట్ శ్రద్ధ తల్లిదండ్రుల పర్యవేక్షణతో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో పట్టణానికి మొదటి స్థానం సాధించటమే కాకుండా రాష్ట్రస్థాయి ర్యాంకు కూడా సాధించి శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేసింది.

## జనగణనను సమర్థవంతంగా చేపట్టండి

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కరుణకుమారి



పులిచెర్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: జనగణనను సమర్థవంతంగా చేపట్టాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కరుణకుమారి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో జనగణన సిబ్బందికి జరిగిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి మాట్లాడుతూ జనగణనను నిబంధనలు మేరకు నిర్వహించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలు అతిక్రమించరాదని అన్నారు. స్వీయ గణనపై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని ఇందుకు సిబ్బంది ముందుండాలని సూచించారు. అనంతరం క్షేత్రస్థాయిలో స్వీయ గణన కోసం పులిచెర్లలోని పలు గృహాలు, వాణిజ్య సముదాయాలను సందర్శించి స్వీయ గణనపై స్వయంగా పరిశీలించారు. రిసోర్స్ పర్సన్స్ రాజేంద్ర.. సయ్యద్ బాషా స్వీయ గణన జన గణన గురించి అవగాహన కల్పించారు. వెల్ఫేర్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ క్షేత్రస్థాయిలో స్వీయ గణనపై స్వయంగా నిర్వహణ విధానాన్ని చేపట్టి వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జయసింహా ఎంపీడీవో రాజశేఖర్ బాబు ఏఎస్ఓ శ్రీనివాసులు సీనియర్ అసిస్టెంట్ ముబారక్, సిబ్బంది పాల్గొన్నారు.

## వేడుకగా గ్రామదేవతలకు...అమావాస్యపూజలు

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్త:**



అమావాస్య సందర్భంగా నగరంలోని గ్రామదేవతలు తాళ్లపాక పెద్ద గంగమ్మకి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఏడు గంటలకు అమ్మవారికి ఊంజల సేవ నిర్వహించారు. చైర్మన్ వేదవతి రాయల్ కమిటీ సభ్యుడు బుజ్జిబాబు, బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

**-అంకాలమ్మ ఆలయంలో:** అంకాల పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలోనూ అమావాస్య సందర్భంగా అమ్మవారికి ఊంజల సేవ నిర్వహించారు ఆలయ చైర్మన్ రాజమోహన్ రాయల్ ,సభ్యులు భాగవతుల జయలక్షి మ్మ ,దస్తగిరి రెడ్డి ,బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్రెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి ,ప్రభాకర్ నాయుడు ఇతర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## అల్లాహ్ ఆరాధనకు మనిషిని సృష్టించాడు: రేహాన్



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: అల్లాహ్ తనను ఆరాధించుటకు మనిషిని సృష్టించాడని అయితే నేడు మనిషి సర్వం తానే అని తన నిర్ణయాలే సూపర్ అంటూ విర్రవీగి పోతూ అల్లాహ్ ఆరాధనను విస్మరిస్తూ కష్టాలు,కన్నీళ్ళు దిగమింగుతున్నాడరి హాఫీజెఖుర్ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారుజ శుక్రవారం జామియా మస్జిద్లో ఆయన విశేష జనవాహినిని ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టిన ప్రతి ఒక్కడు మరణించక తప్పదని ఇహలోకం మనకు మజిలి అనే నగ్నసత్యాన్ని తెలుసుకోకుండా బందాలు,అనుబంధాలంటూ ప్రపంచం అనే మాయలో పడి అల్లాహ్ను విస్మరిస్తున్నామన్నారు. మనకు ఈ లోకం ఆతిధ్యం మాత్రమే అన్నారు. మనం స్వర్గం నుంచి వచ్చాము. స్వర్గానికి వెళ్ళాలని అక్కడకు వెళ్ళాలంటే అల్లాహ్ ఆదేశాలను,ప్రవక్త జీవితాన్ని మార్గదర్శకంగా నడచుకోవాలన్నారు. మనం ఇక్కడ ఎంత సంపాదించినా తోడు రాదన్నారు. నమాజులు ఆచరించాల్సిన విధి విధానాలను గురించి వివరిస్తూ పురషుడు అలంకారానికి కేవలం మూడున్నర గ్రాముల వవెండి ఉంగరాన్ని మాత్రమే ధరించాలని ఆయన సూచించారు.అంతకంటే ఎక్కువ ధరిస్తే అది హరాం అన్నారు.

## వైకాపా నేతకు పితృవియోగం



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి చెందిన సీనియర్ వైకాపా నాయకుడు, ఆప్కోమాజీ చైర్మెన్ ఎపియస్ ఆర్టిసి మాజీ వైస్ చైర్మెన్ మిద్దెల హరికి పితృవియోగం కల్గింది. సీనియర్ వైకాపా నాయకుడు మిద్దెల హరి త ం డ్రి మిద్దెల కృష్ణయ్య ఆకస్మికంగా శుక్రవారం మృతి చెందారు. వ్యాపారరంగంలో రాణించిన కృష్ణయ్య మృతికి పలువురు సంతాపాలు తెలిపారు.ఈ నేపధ్యంలో మాజీ శాసనసభ్యుడు బి.మధుసూధనరెడ్డి,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పఠాన్ ఫరీద్ఖాన్,గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు, బుల్లెట్ శ్యాం,మున్నారాయల్, గోరా,సురేష, సుందర్రామిరెడ్డి, కోళ్లూరు హరినాయుడు, ఆర్కాట్ ముత్తు, గణేష్,మాజీ కౌన్సిలర్ మహబూబ్బాషా,ఆరీఫ్ చింతామణి పాండు, లక్కమనేని కృష్ణ,జీలాని, గుణ,అర్కాట్ శంకర్, అస్లాం,బాబు, వవెంకటరమణ,ఏ రమేష్, మణికంత తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ పబ్లిక్ స్కూల్లో రోబోటిక్స్ ఎక్స్పో



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని ఆక్స్ఫర్డ్ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం విద్యార్థుల మేధస్సును పదును పెట్టేందుకు నిర్వాహకులు రోబోటిక్స్ ఎక్స్పోను ఏర్పాటు చేసారు. పాఠశాల కరస్పాం డెంట్ చెవిరెడ్డి మధుసూధనరెడ్డి సారధ్యంలో చిన్నారులకు మేధోపరీక్షను ఏర్పాటు చేసారు. చిన్నారుల్లో దాగి ఉన్న ఆధునిక సాంకేతికతపై ఆసక్తిని పెంపొందించటానికి ఈ చిన్నపాటి ప్రయోగం చేసినట్లు మధుసూధనరెడ్డి వివరించారు.ఈ ఎక్స్పోలో విద్యార్థులు వివిధ రోబోటిక్ నమూనాలను ప్రదర్శింపజేసారు. విద్యార్థుల సృజనాత్మకతను, సైన్స్పై అవగాహనను చాటుతూ ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలను రూపకల్పన చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను హాజరై చిన్నారులను ఆశీర్వదించిన అతిధులను కరస్పాండెంట్ మధుసూధనరెడ్డి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు ఇంకా ఎన్నో చేపట్టాలని సూచించారు.అందుకు మేనేజ్మెంట్ సహకరిస్తుందని తెలిపారు.

## సామాన్యులకు పూజలు దూరం చేయకండి! : అంజూరు



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం నేడు కోట్లకు పడగలెత్తడానికి మూలమైన రాహుకేతుదోష నివారణ పూజలను సామాన్య భక్తుల నుంచి దూరం చేయవద్దని మాజీధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వెండి ధర పెరిగితే ఆలయం కొత్తగా వెండి కొనటం లేదు కదా? అని ప్రశ్నించారు. వెండి నాగపడగలను భక్తులు హుండీల్లోనే సమర్పిస్తున్నారు కదా? సామూహికంగా నిమ్మపండు పెట్టి పూజలు చేస్తే అది రాహుకేతు పూజలు కాదని అవి క్షుద్ర పూజలని తెలుసుకోవాలన్నారు. రాహువు కేతువుల వెండి నాగపడగలను ఎర్ర,నల్ల గుడ్డల్లో ఉంచి పసుపు కుంకుమలతో శాంతిపజేయటం ఆచారంగా వస్తుందన్నారు.అలాంటి మహి మాన్విత పూజలను సామూహికంగా చేస్తాం అనటం విడ్డూరంగా ఉందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వవెండి కొరత లేదని తాను చైర్మెన్గా ఉన్నప్పుడు ఉన్న వవెండితో పాటు వెయ్యి కిలోలు కొనుగోలు చేసామన్నారు. వెండి ధర పెరుగుదలకు వెండి నాగపడగల తయారికి సంబంధం లేదన్నారు.ఈ పూజలు సామాన్యులకు అందుబాటులో ఉండగా దానిని రద్దు చేయటం బాధాకరమన్నారు. పాలకులు,ట్రస్టుబోర్డు అధికారులు పునరాలోచించాలని శ్రీనివాసులు సూచించారు. భక్తులపై అభిమానం గుర్తింపు ఉంటే ప్రతి రోజూ స్థానికులకు నిబంధనలతో సంబంధం లేకుండా అంతరాలయ దర్శనం ఏర్పాటు చేయాలని అంజూరు తారక శ్రీనివాసులు కోరారు.

## వేలంపాడులో మాక్ డ్రిల్



**శ్రీకాళహస్తి రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మండలం వేలంపాడు గ్రామంలో 9వ బెటాలియన్ ఎస్డిఆర్ఎఫ్ కమాండర్ ఇ.ఎస్.సాయిప్రసాద్ మార్గదర్శకంతో శుక్రవారం నిర్వహించారు.ఆయనతో పాటు అసిస్టెంటు ఆనంత కన్నా, శ్రీకాళహస్తి ఎంఆర్ఓ సుబ్బారావు, విఆర్ఓ సుబ్బరాజు పర్యవేక్షణలో సమక్షంలో విద్యార్దినివిద్యార్దులు,ఉపాధ్యాయులకు అగ్నిపమాదాలు, వరదలు, భూకంపాలు వంటి అత్యవసర పరిస్థితులో ఎలా స్పందించి ఎలా బయట పడాలో అనే పలు అంశాల పై అవగాహన కల్పించారు.అదేవిధంగా మాక్డ్రిల్ రక్షణచర్యలు,ప్రధమ చికిత్స పలు ప్రదర్శనలు చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆర్ఓ డి.వెంకటేశ్వరరావు సమన్వయం చేసి విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గుడిమల్లం కుంబాభిషేకానికి విస్తృత ఏర్పాట్లు : ఇఓ

ఏర్పేడు-ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో వెలసిన అనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో దశాబ్దాల తరువాత కుంబాభిషేకం నిర్వహించ నున్నారు. సాధారణంగా శివాలయంలో 12 సంవత్సరాలకు ఒక సారి కుంబాభిషేకం జరపాలని చెబుతారు.అయితే పురావస్తుశాఖ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న గుడిమల్లం ఆలయంలో ఎప్పుడు కకుంబాభిషేకం జరిపారన్నది ఇదిమిద్దతంగా తెలియటం లేదు.ఈ నేపథ్యంలో సుమారు 8 సంవత్సరాలకు పై నుంచి ఇక్కడ పని చేస్తున్న కార్యనిర్వాహణాధికారి రామచంద్రారెడ్డి ఇక్కడ కుంబాభిషేకం జరపాలని నిర్ణయించి తన నిర్ణయాన్ని పురావస్తు శాఖతో పాటు స్థానికంగా ఉన్న నాయకులతో చర్చించారు.ఈ నెల 19నుంచి 23వరకు కుంబాభిషేకం నిర్వహించుటకు నిర్ణయించారు.ఈ నేపధ్యంలో శుక్రవారం ఆలయ ఇఓ రామచంద్రారెడ్డి ప్రభాతవార్తతో ముచ్చటిస్తూ ఏర్పాట్లును వివరించారు.ఆలయ ఇఓగా రామచంద్రారెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత పరిపాలన గాడిన పడింది. అభివృద్ది దిశలో ఆలయం పరుగులు తీస్తుంది. కుంబాభిషేకానికి సంబంధించి పురావస్తు శాఖ అధికారులతో చర్చించి రిపేర్లు చేయటానికి కృషి చేసారు. దాంతో సుమారు రూ.30లక్షలతో ఆలయ ఆధునికరణకు అవకాశం లబించింది,ఇక ఆలయ ఇఓ చొరవ తో ధర్మకర్తల మండలి చైర్మెన్ గిరినాయుడు సహకారంతో పలువురు దాతలతో సుమారు రూ.60లక్షలతో ఏర్పాట్లు చేపట్టారు.

***భక్తులకు బస... భోజన సదుపాయం:*** గుడిమల్లంలో జరుగుతున్న కుంబాభిషేకం సందర్భంగా ఐదు రోజుల పాటు వచ్చే భక్తులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం,రాత్రి భోజనాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఇఓ రామచంద్రారెడ్డి వివరించారు. అలాగే రుత్వికులకు పాపానాయుడుపేటలోని కళ్యాణమండపంలో విడిది ఏర్పాటు చేసినట్లు వివరించారు. వారికి ప్రత్యేకంగా భోజనాల వంటలకు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు ఇఓ తెలిపారు. ఇప్పటికే యాగశాలలు ఏర్పాటు చేసామని అలాగే ఎండ బాధ తట్టుకోవటానికి కుటీరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్చకుల సూచనలతో శైవాగమ పద్దతికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. పూజల నిర్వహణకు 8వేదికలు,60మంది అర్చకులను రప్పిస్తున్నట్లు వివరించారు.పేట నుంచి ప్రతిరోజు అర్చకులు రావటానికి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక మహాశివరాత్రి సమయంలో ఇక్కడకు 40వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని ఈ ఆంచనాలతో ఏర్పాట్లు చేపట్టినట్లు ఇఓ రామచంద్రారెడ్డి వివరించారు.అయితే ఈ కుంబాభిషేకానికి పలువురు పీఠాధిపతులు వస్తామని భరోసా ఇచ్చారని ఆయన తెలిపారు. ఇందులో పుష్పగిరి, హంపీ.శ్రీశక్తిపీఠం పీఠాధిపతులు వస్తామని భరోసా ఇచ్చారని అయితే కంచి స్వామి కూడా వస్తామని చెప్పారని కానీ ఇంకా ఖరారు చేయలేదని ఇఓ వివరించారు.విఐపిలకు పీఠాధిపతులకు ప్రత్యేక బస సదుపాయాలను ఏర్పాటు చేసామని ఇఓ రామచంద్రారెడ్డి వివరించారు.ఇప్పటికే ఏర్పాట్లు దాదాపు పూర్తి అయ్యాయని తెలిపారు.